ప్రజ్ఞ సంచిక కోసం
క్యూఆర్ కోడ్
స్కాన్ చేయండి

సూర్య
www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragnamagazine@gmail.com

బుధవారం 19 మార్చి 2025 పేజీలు 8



APPSC, TGPSC


గ్రూప్-1 మెయిన్స్

# తెలుగు మీడియంలో రాస్తే మార్కులు వేయరా..?

DSC / TET ★ తెలుగు సాహిత్యం ★ జాగ్రఫీ



కరెంట్ అఫైర్స్




బయాలజి



అగ్నివీర్ ఉద్యోగాలు

# ఏపీపీఎస్సీ, టీజీపిఎస్‌సి గ్రూప్-1 మెయిన్స్

# తెలుగు మీడియంలో రాస్తే మార్కులు వేయరా..?

**ఇటీవల వెలువడిన తెలంగాణ గ్రూప్-1 మెయిన్స్‌లో తెలుగు మీడియంలో రాసిన అభ్యర్థులకి తక్కువ మార్కులు వచ్చాయనే వార్త ఏపీలో మే 5న గ్రూప్-1 మెయిన్స్‌ను తెలుగు మీడియంలో రాసే అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది.**

సాధారణంగా మనమాతృభాష తెలుగు. పరాయి భాష ఆంగ్లం. ఈ రెండు భాషల్లో ఏ భాషలో సులభమయిన భావ వ్యక్తీకరణ జరుగు తుంది అని ఎవరిని అడిగినా మనం సులభంగా తెలుగులోనే అని చెప్పవచ్చు.

ఇక రెండవది, తేనెలొలికే తెలుగు, తేటతెలుగు అని పాఠ్యపుస్తకాల్లో రాసుకుంటూ, పాలనలో తెలుగుకి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని రాజకీయ నాయకులు చూపే కపట ప్రేమ.

ఎప్పుడో గాథాసప్తశతిలో అత్త, దుత్త, గిత్త, పాడి, పంట, ఆవు అని దేశీ భాషలో తెలుగుని రాసుకొని తెలుగుకి ప్రాచీనభాషా హెూదా పొంది ఆనందపడిన మనం.

గొప్ప గొప్ప జనరంజక గ్రంథాలు రాయడానికి మరియు పోటీ పరీక్షల ప్రశ్నల జవాబుల్లో లేవనెత్తిన సందేహాలకు సమాధానాలు వెదకటానికి అవసంమయిన తెలుగు అకాడమీని ఏర్పాటు చేసుక్ను మనం.


ఇన్ని చేసుకున్న మనం తెలుగులో గ్రూప్-1 మెయిన్స్ ఎగ్జాం రాస్తే మాత్రం తెలుగుకి ఇవ్వవలసిన ప్రాధాన్యాన్ని, గుర్తింపుని, గౌరవాన్ని అస్సలు ఇవ్వం. బహుశా మన మాతృభాష కదా, అందుకనేమో చిన్నచూపు. ఆంగ్లంలో రాస్తే అదేదో గొప్ప భాష అనే భావన మననెత్తిమీద తెల్లోడు బల వంతంగా రుద్దిన ఆంగ్లభాష. ఆంగ్ల వస్త్రధారణ, ఆంగ్లంలో మాట్లాడటం అనేది మనకెప్పటికీ గొప్పతనం లానే కన్పిస్తుంది. ఈ జాడ్యం ఎప్పుడు మొదలయిందంటే ఆంగ్లేయులు పాలకులు, మనం పాలితులం, వాళ్లు పాలించడానికే పుట్టారు, మనం పాలించబడటానికి పుట్టాం అనే బానిస భావన లోంచి ఆంగ్లాధిపత్యం ఆరంభమయింది.

**పోటీ పరీక్షల్లో తెలుగుకు స్థానం లేదా?**

**తెలుగు భాషలో మెయిన్స్ లాంటి పరీక్షలు రాస్తే మనం ఎందుకు గెలుపు గుర్రాలను అధిరోహించలేకపోతున్నామంటే.....**

ఎ. పేపర్లు దిద్దే మాస్టార్లుకి ఒక అభిప్రాయం ఏంటంటే, తెలుగులో పెద్దగా కంటెంట్ ఉండదు. ఉన్నా రాయలేరు. రాయరు అనే బలమయిన భావన ఉండడం.

బి. ఆంగ్లంలో రాస్తే అదేదో హై ఫై భావన. ఆంగ్లంలో రాసినారు కాబట్టి బాగానే రాసి ఉంటారన్న భావన.



సి. గ్రూప్-1 మెయిన్స్‌కి వచ్చేసరికి సివిల్స్ రాస్తున్న వారు, ఒకటకి రెండుసార్లు సివిల్స్‌కి ఎటెంప్ట్ చేసినవారు, ఇంటర్వ్యూ వరకు వెళ్లి సివిల్స్‌లో అపజయం పొందిన వారు గ్రూప్-1 మెయిన్స్ రాస్తారు కనుక వారు ఆంగ్లంలోనే రాస్తారు కనుక తెలుగులో రాసిన వారికి అంత స్థాయి ఉండదన్న అపోహ.

డి. అసలు తెలుగు మీడియం అభ్యర్థులంటే ఆదిలోనే ఒకరకమయిన చులకన భావన.

ఇ. మరికొన్ని సబ్జెక్టులకి తెలుగులో ట్రూ ట్రాన్స్‌లేషన్ ఉండదు. ఆంగ్లంలో అయితే ఆ పదాలను అలానే రాసేయవచ్చు. ఉదాహరణకు సైన్స్ & టెక్నాలజీ పేపర్‌లోనూ, జాగ్రఫీ, ఎకానమీ లాంటి పేపర్లలో టెర్మినాలజీ ఉంటుంది. దీనిని తెలుగు అనువాదం చేసి సులభంగా రాయడానికి కష్టమవుతుంది. ఇక్కడ కూడా తెలుగు అభ్యర్థులకు చిన్నపాటి మైనస్ అవుతుంది.

మరి రోణంకి గోపాలకృష్ణ తెలుగు మీడియంలో సివిల్స్ రాసి టాపర్ ఎలా కాగలిగారు? అప్పుడెప్పుడో నెల్లూరు భాను ప్రకాష్ రెడ్డిగారు తెలుగు మీడియంలో రాసి జాతీయ స్థాయిలో ఏడో ర్యాంకు ఎలా సాధించగలిగారు? అని అనుకుంటే మనకు తెలిసే జవాబు ఏమనగా సివిల్స్ అయినా, గ్రూప్-1 మెయిన్స్ అయినా భాష అవరోధం కాదు. నీవు ఏ భాషలో అయితే సౌకర్యవంతంగా (కంఫర్ట్) రాయగలవో అదే భాషలో మెయిన్స్ పరీక్షలు రాయాలని నాలాంటి వారు సూచిస్తుంటారు. కానీ సదరు టి.జి.పి.ఎస్సి.నో లేదా ఎ.పి.పి.ఎస్సీనో మెయిన్స్ పేపర్లు దిద్దే తరుణంలో ప్రొఫెసర్‌లకి, పి.హెచ్.డీలున్న అసిస్టెంట్ ప్రొఫెసర్‌లకి మరియు అసోసియేట్ ప్రొఫెసర్లకి క్రిస్టల్ క్లియర్‌గా గైడ్ లైన్స్‌లు ఇవ్వాలి. ఉద్యోగార్థులు ఏ భాషలో రాసినా పరువాలేదు. కంటెంట్ ఉంటే లేదా ఇచ్చిన బ్లూప్రింట్ పాయింట్ల ప్రకారం రాసి ఉంటే భాషతో సంబంధం లేకుండా మార్కులు వేసే ఖచ్చితత్వాన్ని పాటించాలని ఆదేశించాలి.

ఒక యూరోపియన్ స్కాలర్ ఇలా అన్నాడట. **యూరప్ ఖండంలోని అన్ని దేశాల విజ్ఞానం, భారతదేశంలోని ఒక ప్రాచీన స్థానిక భాషల గ్రంథాలయంలో ఒక ర్యాక్‌లోని పుస్తకాల జ్ఞానంతో సమానం".** నిజమే కదా! మరి మనలను మనం తగ్గించుకుంటామా? మన మాతృభాషలో రాసిన వారికి మనం మార్కులు వేసుకోకపోతే ఎలా? కంటెంట్ చూసే మార్కులు వేయండి. తెలుగు అభ్యర్థులకి కాదు, తెలుగులో బాగా కంటెంట్ రాసిన అభ్యర్థులకు.

తెలుగు భాషలో మెయిన్స్ రాసేవారు దాదాపుగా మధ్యతరగతి తెలుగు కుటుంబాలనుండి వస్తుంటారు. అంతకు మించి గ్రామీణ ప్రాంతాల అభ్యర్థులుంటారు. తెలుగు భాషలో రాసారు అన్న ఫీలింగ్ వల్ల తెలుగు అభ్యర్థుల స్క్రిప్ట్ కి తక్కువ మార్కులు వేస్తే కష్టం కదా! అసలే సివిల్స్ ప్రశ్నాపత్రాలు ఏమీ తెలుగులో ఉండవు. హిందీ లేదా ఇంగ్లీష్ భాషలో ఉంటాయి. ఉత్తరాదిలో చాలా చాలా రాష్ట్రాలకు హిందీ మాతృభాష. కనుక వారికి సివిల్స్ పరీక్షలు తమ మాతృభాషలో రాసే అవకాశం ఉంది. అందువల్లనే సివిల్స్ ఫలితాల్లో ఉత్తరాది వారే ఎక్కువగా విజేతలవుతుంటారు. మరి మన దక్షిణాది వారికి హిందీ లేదా ఆంగ్లంలో ప్రశ్నలు అర్థం చేసుకో వాలన్నా జవాబులు రాయాలన్నా సందిగ్ధ పరిస్థితి. కనుకనే ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాల ఉద్యోగార్థులు ఆగ్లం లేదా హిందీ అనే అవరోధం వల్ల సివిల్స్ వైపు వెళ్ళటానికి భయపడుతుంటారు. ఏదో గ్రూప్-1 రాసి డిప్యూటీ కలెక్టర్, తదనంతరం కన్‌ఫాం ఐ.ఎ.ఎస్., అవుదామన్న కనీస ఆశను కూడా గ్రూప్స్ పరీక్షలు తెలుగు భాషలో రాసి కోల్పోతోన్న పరిస్థితి.

పేపర్లు దిద్దే మాస్టార్లు అనవచ్చు. తెలుగు లోనయినా బాగా రాస్తే ఎందుకు మార్కులు వేయమూ? అని. కానీ ఒక సారి మీ మైండ్‌సెట్ కూడా కొద్దిగా మార్చి చూడండి. తెలుగు మీడియంలో రాసిన అభ్యర్థులు సంచలనాలు సృష్టిస్తారు.



హిస్టరీ రఫీసార్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

## డియస్సీ టెట్ ప్రత్యేకం — జాగ్రఫీ



### తెలంగాణ నదులు

| నది | జన్మస్థలం | పొడవు |
|---|---|---|
| గోదావరి | తెలంగాణలో ప్రవేశం-నిజామాబాద్ జిల్లా రేంజల్ మండలం కందకుర్తి వద్ద | 560 కి.మీ. |
| మంజీరా | మహారాష్ట్రలోని బాల్‌ఘాట్ కొండలలోని జామ్‌ఖేడ్ కొండలు | 724 కి.మీ. |
| ప్రాణహిత | వార్ధా, పెన్ గంగా, వెన్ గంగా అనే 3 నదుల కలయిక (తెలంగాణలో 113 కి.మీ.) | మొత్తం 721 కి.మీ. |
| శబరి | ఒడిసాలోని తూర్పు కనుమలలోని సింకారం కొండలు | 418 కి.మీ. |
| ఇంద్రావతి | ఒడిసాలోని తూర్పు కనుమలలోని దండకారణ్యం ప్రాంతంలో గల కలహండి | 535 కి.మీ. |
| మానేరు | రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల కొండలు | 128 కి.మీ. |
| హరిద్ర | సంగారెడ్డి | |
| కడెం | బోథ్ తాలూకాలోని బోతాయి గ్రామం వద్ద | |
| కృష్ణా | తెలంగాణలో ప్రవేశం నారాయణపేట జిల్లాలోని తంగడి వద్ద | |
| భీమా | పశ్చిమ కనుమలలోని (మహారాష్ట్ర) భీమ శంకర గుట్టలు | 861 కి.మీ. |
| కాగ్నా | వికారాబాద్‌లోని అనంతగిరి కొండలు | |
| మున్నేరు | మహబూబాబాద్ | 192 కి.మీ. |
| డిండి | మహబూబ్ నగర్‌లోని షాబాద్ గుట్టలు | 153 కి.మీ. |
| పాలేరు (పల్లేరు) | జనగాంలోని చాణపురం | 144 కి.మీ. |



పాదం సుధాకర్ ఫ్యాకల్టీ, హైదరాబాద్.

## అగ్నివీర్ ఉద్యోగాలు

ఇండియన్ ఆర్మీలో అగ్నివీర్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ వెలువడింది. ఈ ఉద్యోగాల భర్తీకి ముందుగా ఆన్‌లైన్ పరీక్ష నిర్వహిస్తారు. దీనిలో అర్హత సాధించిన వారికి ఫిజికల్ టెస్టు ఉంటుంది. దీనిని ఆంధ్రప్రదేశ్‌లో గుంటూరు, విశాఖపట్నంలలో తెలంగాణాలో సికింద్రాబాదులో నిర్వహిస్తారు.



**ఖాళీల వివరాలు**

ఈ నోటిఫికేషన్ ద్వారా సుమారు 25,000 ఖాళీలు భర్తీ చేస్తారు. అందులో అగ్నివీర్ (General Duty), అగ్నివీర్ Tradesman, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ క్లర్క్, స్టోర్ కీపర్ విభాగాలున్నాయి.

**వయో పరిమితి**

కనిష్ఠ వయస్సు: 17.5 సంవత్సరాలు

గరిష్ట వయస్సు: 21 సంవత్సరాలు

SC/ST అభ్యర్థులకు: 5 సంవత్సరాలు, OBC అభ్యర్థులకు: 3 సంవత్సరాలు గరిష్ట వయస్సులో సడలింపు ఉంటుంది.

**విద్యార్హతలు**

అగ్నివీర్ ఉద్యోగాలకు కనీస అర్హత 10వ తరగతి ఉత్తీర్ణత. క్లర్క్, స్టోర్ కీపర్ పోస్టులకు 12వ తరగతి అర్హత ఉండాలి. నిర్ణీత ఫిజికల్ స్టాండర్డ్స్ ఉండాలి.

**జీతం వివరాలు**

ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ. 30,000/- పైగా జీతం లభిస్తుంది.

**దరఖాస్తు రుసుం** రూ. 250/-

**ముఖ్యమైన తేదీలు**

దరఖాస్తు ప్రారంభం: మార్చి 12, 2025

దరఖాస్తు ముగింపు: ఏప్రిల్ 10, 2025

పరీక్ష తేదీ: తరువాత ప్రకటిస్తారు

**ఎంపిక విధానం**

ఈ ఉద్యోగాల ఎంపిక విధానం రాత పరీక్ష , ఫిజికల్ టెస్ట్, టైపింగ్ టెస్ట్ (క్లర్క్ పోస్టులకు మాత్రమే), డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ స్టేజెస్‌లో జరుగుతుంది.

ఇతర వివరాలకు అధికారిక వెబ్‌సైట్ https://joinindianarmy.nic.in చూడండి.

ఏపీపీఎస్సీ Dy.EO మెయిన్స్ పేపర్- 3

# విద్యా దృక్పథాలు

Practice Questions

(గత సంచిక తరువాయి.....)

**37. జిల్లా ప్రాథమిక విద్యా పథకం (DPEP) కు సంబంధించి సరి కానిది?**

A. APPEP కార్యక్రమాలకు కొనసాగింపుగా ఈ పథకం 1996లో అమలులోకి వచ్చింది

B. గ్రామీణ స్థాయిలో కూడా విద్యారంగ అభివృద్ధికి కృషి చేసిన పథకం

C. సార్వత్రిక విద్యా లక్ష్యాల సాధనతో పాటు బాలికల విద్యకు ప్రాధాన్యం ఇచ్చింది

D. మన రాష్ట్రంలో మొదట ఐదు జిల్లాలలో ఈ కార్యక్రమం ప్రారంభమైంది

1. A, B మాత్రమే
2. B, C మాత్రమే
3. C, D మాత్రమే
4. ఏదికాదు

**38. ఆంధ్రప్రదేశ్ పాఠశాలల ఆరోగ్య పథకం ( APSHP) కు సంబంధించి సరైన అంశాలు?**

1. నిర్ణీత వ్యవధుల్లో బాలబాలికలు అందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం
2. టెలిస్కూల్ పేరుతో రాష్ట్రవ్యాప్తంగా బహుళ ప్రాచుర్యం పొందాయి
3. నిపుణుల బోధన వ్యూహాలను అటు విద్యార్థులకు ఇటు ఉపాధ్యాయులకు పరిచయం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం.

1. 1 మాత్రమే
2. 2 మాత్రమే
3. 3 మాత్రమే
4. పైవన్నీసరైనవి

**39. ఈ క్రింది వాటిని జతపరచండి?**

విద్యావేత్తలు, తత్వవేత్తలు విద్యకు సంబంధించిన నిర్వచనాలు

| **విద్యావేత్తలు/ తత్వవేత్తలు** | **విద్య నిర్వచనం** |
|---|---|
| 1. ఉపనిషత్తులు | A. మోక్ష సాధనకు తోడ్పడడం |
| 2. భగవద్గీత | B. ఆత్మసాక్షాత్కారం |
| 3. సోక్రటీస్ | C. సత్యాన్వేషణ |
| 4. స్వామి అరవిందుడు | D. భవిష్యత్తులకు సముచిత స్థానం |
| 5. మహాత్మా గాంధీ | E. ఆధ్యాత్మిక శక్తుల బహిర్గతం |
| | F. అభిరుచుల సుస్థిరపరచడం |

1. A, B, C, D, E
2. A, B, C, E, D
3. A, B, C, D, F
4. A, D, C, B, E

**40. ఆర్యుల సామాజిక, రాజకీయ పరిస్థితుల గురించి వివరించినది?**

1. ఋగ్వేదం
2. సామవేదం
3. యజుర్వేదం
4. అధర్వణ వేదం

**41. వేద విద్యలోని బోధనా అంశాలకు సంబంధించి సరికానిది?**

1. చతుర్వర్ణ వ్యవస్థ
2. చతుర్విధ పురుషర్థాలు
3. చతురాశ్రమ ధర్మలు
4. కర్మ, పునర్జన్మ సిద్ధాంతాలు

1. 1,2 మాత్రమే
2. 3,4 మాత్రమే
3. 1,4 మాత్రమే
4. ఏదికాదు

**42. బౌద్ధ విద్యా విధానంలో విద్యా దశలకు సంబంధించి సరికానిది?**

1. పబజ్జ (ప్రాథమిక విద్య)
2. ఉపసంపద (ఉన్నత విద్య)
3. ఉపసదస్సు(స్నాతకోత్సవం)
4. ఏదికాదు

**43. బౌద్ధ కాలంలో ప్రఖ్యాతిగాంచిన విశ్వవిద్యాలయాలు?**

1. తక్షశిల
3. విక్రమశిల
2. నలంద
4. పైవన్నీ

**44. జాతీయ సార్వత్రిక పాఠశాలను ఎప్పుడు స్థాపించారు?**

1. 1989
2. 1990
3. 1992
4. 1995

**45.** UNESCO, UNICEF, WHO, కౌమారదశ బాల బాలికలకు మూడు రంగాల్లో సూచించిన జీవన నైపుణ్యాలు మొత్తం ఎన్ని?

1. 12
2. 17
3. 8
4. 10

**46. సాధారణ దృష్టి క్షేత్రం ఎంత?**

1. 90
2. 180
3. 360
4. 120

**47. ఆపరేషన్ బ్లాక్ బోర్డ్ పథకంలో గదుల నిర్మాణానికి కేంద్రం భరించే ఖర్చు శాతం?**

1. 48%
2. 50%
3. 65%
4. 40%

**48. APPEP లో విద్యార్థుల అభ్యసన వేగం పెంచడానికి ఉపయోగించే సూత్రాలు?**

1. నాలుగు సూత్రాలు
2. ఆరు సూత్రాలు
3. ఏడు సూత్రాలు
4. ఐదు సూత్రాలు

**49. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం ఏ విద్యా ప్రాజెక్టులోనే ముఖ్య లక్ష్యం?**

1. APPEP
3. SSA
2. DPEP
4. RMSA

50. DPEP మొదట ఏ రాష్ట్రంలో ప్రారంభమైంది?

1. తమిళనాడు
3. ఆంధ్రప్రదేశ్
2. గుజరాత్
4. రాజస్థాన్

**51. జాతికి రూపురేఖలు దిద్దేది పాఠశాలలేకానీ పార్లమెంట్ కాదు అన్నది ఎవరు?**

1. మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్
2. జవహర్లాల్ నెహ్రూ
3. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్
4. అబ్దుల్ కలాం

**52. 2001 జనాభా లెక్కల ప్రకారం మన దేశంలో అక్షరాస్యత శాతం?**

1. 65.38%
2. 64.38%
3. 62.38%
4. 60.42%

**53. బడి మొహం చూడని, బడి మానుకున్న 9-14 సంవత్సరాల మధ్య బాలబాలికల కోసం అనియత విద్యా కార్యక్రమాన్ని ఎన్నో ప్రణాళిక ప్రకారం అమలు జరుపుతున్నారు?**

1. నాలుగో ప్రణాళిక
2. ఐదవ ప్రణాళిక
3. ఆరొప్రణాళిక
4. ఏడోప్రణాళిక

54. KGBV పాఠశాలల ప్రారంభ సంవత్సరం?

1. జూన్ 14, 2005
2. ఆగష్టు 14, 2005
3. సెప్టెంబర్ 14, 2005
4. నవంబర్ 14, 2005

**55. 11 వ పంచవర్ష ప్రణాళికలో RMSA కు కేటాయించిన మొత్తం?**

1. 20,120 కోట్లు
3. 12,120 కోట్లు
2. 15,120 కోట్లు
4. 14,120 కోట్లు

**56. కౌమార విద్య యొక్కప్రధాన ధ్యేయం?**

1. కౌమారల్లో సృజనాత్మకతను పెంచడం
2. కౌమారుల్లో విద్యాపరమైన నైపుణ్యాలు పెంచడం
3. కౌమారూల్లో వృత్తిపరమైన నైపుణ్యాలు పెంచడం
4. కౌమారుల్లోజీవన నైపుణ్యాలు అభివృద్ధి చేయడం

**57. సూక్ష్మస్థాయి విద్యా ప్రణాళిక అనేది, ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం?**

1. DPEP
2. NPEGEL
3. OBB
4. APPEP

**58. ఆంధ్రప్రదేశ్లోని పాఠశాల ఉపాధ్యాయులకు వృత్యంతరశిక్షణను అందించే ప్రధాన సంస్థ?**

1. వయోజన విద్యా సంచాలకుల కార్యాలయం
2. రాష్ట్ర విద్యా సాంకేతిక విజ్ఞాన సంస్థ
3. రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ
4. పాఠశాల విద్యా సంచాలకుల కార్యాలయం

**59. " ఉపాధ్యాయ విద్య అనేది ఒక నిరంతర ప్రక్రియ. అందులోని వృత్తిపూర్వృత్యంతరాలు విడదీయలేనివి "అనే ఈ స్టేట్మెంట్ ఇచ్చింది?**

1. ఉపాధ్యాయుల జాతీయ కమిషన్
2. జాతీయ విద్యా విధానం 1986
3. విశ్వవిద్యాలయ విద్యా కమిషన్ నివేదిక
4. సెకండరీ విద్యా కమిషన్ నివేదిక



**60. క్రింది వాటిలో విద్య మూల స్తంభాల్లో ఒకటి కానిది?**

1. సంపాదనకు అభ్యసించడం
2. పనిచేయడానికి అభ్యసించడం
3. వ్యక్తిగా రూపుదిద్దుకోవడానికి అభ్యసించడం
4. తెలుసుకునేందుకు అభ్యసించడం

**61. స్త్రీ విద్య కమిటీ సూచనలకు సంబంధించి సరికానిది?**

1. 1882 హంటర్ కమిషన్ బాలికల పాఠశాలల పర్యవేక్షణకు మహిళా పర్యవేక్షకులనునియమించాలని సూచించింది.
2. 1855-58 మధ్య ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్ 55 బాలికల పాఠశాలను ప్రారంభించారు
3. 1882 తరువాత బ్రహ్మ సమాజం, పార్సీ సమాజం స్త్రీ విద్య వ్యాప్తి కృషి చేశాయి.
4. ఉడ్స్ తాఖీదు స్త్రీ విద్యను ప్రభుత్వమే ప్రత్యక్షంగా ప్రోత్సహించాలని సూచించింది

**62. విద్యకు సంబంధించిన వివిధ రాజ్యాంగ ప్రకరణలు కు సంబంధించి సరైనవి?**

A. 21(ఎ) ప్రకరణ: 6 నుంచి 14 సంవత్సరాల విద్యార్థులకు ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య అందించడం

B. 46వ ప్రకరణ: సామాజికంగా విద్యాపరంగా బలహీన వర్గాల వారి కోసం ప్రభుత్వం తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలు గురించి తెలుపుతుంది.

C. 30 వ ప్రకరణ: అల్పసంఖ్యాకుల వర్గాల వారు విద్యాసంస్థలు ఏర్పాటు చేసుకోవచ్చు.

1. A మాత్రమే
2. B మాత్రమే
3. A, C మాత్రమే
4. A, B, C మాత్రమే

**63.** DIKSHA **'ప్రారంభించబడిన సంవత్సరం?**

1. 2016
3. 2018
2. 2017
4. 2015

**64. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుని సేవా పుస్తకంలో నమోదు (ENTR )చేసేవారు**

1. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు గ్రేడ్ 2
2. మండల విద్యాశాఖ అధికారి
3. ఉప విద్యాశాఖ అధికారి
4. పాఠశాలల ఉప తనిఖీ అధికారి

**65. క్రింది వాటిలో తప్పుగా జతపరచబడినది ఏది?**

1.NCERT -1961
2. NCSE-1995
3. EFLU ( CIEFL)-1948
4. CIET-1984

**66. ఈ క్రింది వాటిలో "ఉత్తర ప్రత్యుత్తరాలకు సంబంధించిన రిజిస్టర్లకు సంబంధించి సరి కానిది?**

1. ఇన్ వర్డ్ అవుట్ వార్డ్ రిజిస్టర్
2. ప్రభుత్వ ఉత్తర్వులు సర్క్యులర్ రికార్డు
3. లోకల్ టపా రిజిస్టర్
4. అకాడమిక్ గైడెన్స్ రిజిస్టర్

**67. ఉపాధ్యాయుల వృత్తి ప్రవర్తన నియమావళి లో వృత్తికి ఉండవలసిన లక్షణాలకు సంబంధించి సరికానిది? ఏది**

1. లాభా ప్రేక్షతో కాకుండా సేవా భావంతో నిర్వహించేది వృత్తి
2. వృత్తికి అధికారిక గుర్తింపు సమాజంలో ఒక ఉన్నత స్థాయి ఉంటుంది
3. తమ సామర్థ్యాల ప్రమాణాలను కాపాడటానికి వృత్తి సంఘాలు ఏర్పడతాయి
4. వృత్తి నిర్వహణకు ప్రత్యేక శిక్షణ అవసరం

1. 1,2 మాత్రమే
2. 2,3 మాత్రమే
3. 1,3,4 మాత్రమే
4. పైవన్నీసరైనవి

**68. కొఠారి కమిషన్...... శీర్షికతో తన నివేదికను సమర్పించింది?**

1. నైతిక విద్య- జాతీయ అభివృద్ధి
2. జాతీయ విద్య- జాతీయ అభివృద్ధి
3. విద్య - జాతీయ అభివృద్ధి
4. సమగ్ర విద్య- జాతీయ అభివృద్ధి

**69."భారతీయ భాషలు అసంపూర్ణమైనవి, అసమర్థమైనవి .... మంచి ఐరోపా గ్రంథాలయంలోని ఒక పుస్తకాల అర భారతదేశ, అరేబియా దేశాలు మొత్తం సాహిత్యం కంటే గొప్పది "అన్న అహంకారపురిత ప్రకటన చేసిన వారు?**

1. చార్లెస్ఉడ్
2. చార్లెగ్రాంట్
3. హార్టాగ్
4. మెకాలే

**70. ఉపనిషత్తులలోని ప్రధాన బోధనా పద్ధతి?**

1. ఉపన్యాస పద్ధతి
2. వివరణ పద్ధతి
3. ప్రశ్నోత్తర పద్ధతి
4. ప్రయోగ పద్ధతి

**71. ఈ క్రింది వారిలో నలంద విశ్వవిద్యాలయాన్ని ధ్వంసం చేసిన వారు ఎవరు?**

1. మహమ్మద్ బిన్ తుగ్లక్
2. కుతుబుద్దీన్ ఐబార్
3. భక్తియార్ ఖిల్జీ
4. అల్లావుద్దీన్ ఖిల్జీ

**72. చాణిక్యుడు ఏ విశ్వవిద్యాలయంలో ఆచార్యుడిగా ఉండేవాడు?**

1. నలంద
2. తక్షశిల
3. విక్రమశిల
4. కాశీ

**Model Paper Prepared by V. J. Study Circle,Tirupathi**

ఏపీపీఎస్సీ Dy.EO మెయిన్స్ పేపర్- 3

# విద్యా దృక్పథాలు

## Practice Questions

**73.** ప్రపంచంలోనే అతిపెద్ద ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమంగా పేరు పొందినది?
1. నిష్ఠ (NISHTA)
2. క్లిప్ (Children language improvement programme )
3. APPEP
4. CLAP

**74.** 1958లో స్త్రీ విద్య పై ఏర్పాటు చేసిన జాతీయ కమిటీ చైర్పర్సన్?
1. ఇందిరా గాంధీ
2. దుర్గాబాయి దేశ్ ముఖ్
3. విజయలక్ష్మి పండిట్
4. సరోజినీ నాయుడు

**75.** జాతీయ విద్యా విధానం -2020 ప్రతిపాదించినది?
1. ఉన్నత విద్య అంతర్జాతీయ ప్రమాణాలు సాధించాలి
2. ప్రపంచంలోనే మొదటి వంద స్థానాలలో గల ఉన్నత విద్యాసంస్థలకు భారతదేశంలో క్యాంపస్ లుస్థాపించేఅవకాశం ఇవ్వాలి.
3. మన సంస్థలకు విదేశాలలో క్యాంపస్ లుస్థాపించే అవకాశం ఇవ్వాలి

1. 1,3మాత్రమే 2. 1, 2 మాత్రమే
3. 3 మాత్రమే 4. 1,2,3 మాత్రమే

**76.** జాతీయస్థాయిలో జాతీయ విద్యా సాంకేతిక వేదికను ఏర్పాటు చేయాలని సూచించిన వారు?
1. NEP-2020 3. NEP-1968
2. NEP-1986 4. RTE ACT-2009

**77.** ఈ క్రింది వాటిని జతపరచండి?
వృత్తి విద్య వివిధ దేశాలలో శిక్షణ పొందుతున్న వారి శాతం

| దేశాలు | శాతం |
|---|---|
| 1. అమెరికా | A. 52% |
| 2. జర్మనీ | B. 75% |
| 3. దక్షిణ కొరియా | C. 96% |
| 4. భారత్ | D. 5% |

1. A, B, C, D, 2. B, C, A, D
3. C, B, A, D, 4. A, C, B, D

**78.** NEP-2020 ప్రకారం విద్యా ప్రణాళిక నిర్మాణం (5+3+3+4) లో4 వ స్థాయి ఈ వయసు వారికిఉద్దేశించబడినది?
1. 13-16 సంవత్సరాలు
2. 14-18 సంవత్సరాలు
3. 12-15 సంవత్సరాలు
4. 6-14 సంవత్సరాలు

**79.** NEP-2020 విధానపత్రంలోని ఒకటో భాగం దేని గురించి తెలియజేస్తుంది?
1. పాఠశాల విద్య 2. ఉన్నత విద్య
3. వృత్తి విద్య 4. ఉపాధ్యాయ విద్య

**80.** NCF-2005 అధ్యాయం 3 దేని గురించి తెలియజేస్తుంది?
1. పాఠ్యాంశాలు, పాఠశాల స్థాయి మూల్యాంకనం
2. పాఠశాల, తరగతి గది వాతావరణం
3. సంస్థాగత మరియు సంస్కరణలు
4. అభ్యసనం మరియు జ్ఞానం

**81.** విద్యార్థులలో పెంపొందించవలసిన 83 విలువలను గురించి పేర్కొన్నవారు?
1. CABE 2. NCERT
3. UGC 4. SCERT


**82.** పాఠశాలల్లో నైతిక బోధన చేయరాదు అనిచెప్పినవారు?
1. శ్రీ ప్రకాష్ కమిటీ-1959
2. కొఠారి కమిషన్ 1964-66
3. రాధాకృష్ణ కమిషన్ -1918
4. మొదలియార్ కమిషన్ -1952-53

**83.** రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ (RMSA) లక్ష్యాలకు సంబంధించి సరికానిది?
1. ఐదు కిలోమీటర్ల పరిధిలో సెకండరీ పాఠశాలల ఏర్పాటు చేయుట
2. ప్రతి సెకండరీ పాఠశాలకు బోధన బోధ నేతరసిబ్బందిని భౌతిక సదుపాయాలు కల్పించుట
3. 2020 వరకు 100% నిలుపుదల సాధించుట

1. 1,2 మాత్రమే 2. 2,3 మాత్రమే
3. 1,2,3 మాత్రమే 4. ఏదికాదు

**84.** జగనన్న గోరుముద్ద "మధ్యాహ్న భోజన పథకం లో"చిక్కి" ఏ రోజులలో పాఠశాలలో భోజనం చేసే పిల్లలకు అందించేవారు?
1. సోమవారం, బుధవారం, శుక్రవారం
2. సోమవారం, గురువారం, శుక్రవారం
3. శనివారం, సోమవారం, మంగళవారం
4. ప్రతిరోజు చిక్కి అందించేవారు

**85.** విశ్వ మానవ హక్కుల ప్రకటన -1948 కి సంబంధించి సరికానిది?
1. డిసెంబర్10 ప్రపంచ మానవ హక్కుల దినం
2. ఈ ప్రకటనలో 30 ప్రకరణల ద్వారా మానవ హక్కులను గుర్తించారు
3. స్వేచ్ఛ న్యాయం శాంతి మానవ హక్కులకు పునాది రాళ్లు




4. మానవులందరికీ గౌరవప్రదమైన జీవన పరిస్థితులు కల్పించడం దీని యొక్క ఉద్దేశం.

1. 1,2 మాత్రమే 2. 2,3 మాత్రమే
3. 3,4 మాత్రమే 4. ఏదికాదు

**86.** జాతీయ మానవ హక్కుల సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1. 1993 సెప్టెంబర్ 28
2. 1994 సెప్టెంబర్ 24
3. 1995 అక్టోబర్ 10
4. 1995 డిసెంబర్ 10

**87.** ప్రభుత్వ ఉద్యోగాల్లో అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని పేర్కొనేటటువంటి ఆర్టికల్?
1. ఆర్టికల్16 2. ఆర్టికల్18
3. ఆర్టికల్14 4. ఆర్టికల్32

**88.** ప్రజాస్వామ్యం కోసం విద్యపై అంతర్జాతీయ వేదికను ఎక్కడ ఏర్పాటు చేశారు?
1. మాల్టా-1987 3. వియన్నా-1993
2. ట్యూనిష్-1992 4. వియన్నా-1978

**89.** RTE-2009 ప్రకారం ఎలిమెంటరీ విద్య అంటే?
1. 1-5 తరగతులు 2. 1-8 తరగతులు
3. 1-7 తరగతులు 4. 1-4 తరగతులు

**90.** అధోముఖ వడపోత సిద్ధాంతాన్ని ప్రతిపాదించినది?
1. చార్లెస్ గ్రాంట్ 2. లార్డ్హర్డింజ్
3. విలియంబెంటింగ్ 4. మెకాలే

**91.** ఏ రాజ్యాంగ సవరణ ద్వారా విద్యను ఉమ్మడి జాబితాలో చేర్చారు?
1. 41 2. 42
3. 44 4. 45

**92.** "జీవన నైపుణ్యాలకు సంబంధించి "సమవయస్కుల ఒత్తిడిని అధిగమించడం అనేది "ఈ రకమైన నైపుణ్యానికి సంబంధించింది?
1. ఆలోచన నైపుణ్యాలు
2. సామాజిక నైపుణ్యాలు
3. సంప్రదింపు నైపుణ్యాలు
4. నైతిక నైపుణ్యాలు

**93.** సాక్షర భారత్ పథకం రద్దయిన సంవత్సరం?
1. 2018 మార్చి 31
2. 2019 సెప్టెంబర్ 5
3. 2018 నవంబర్14
4. 2019 ఆగష్టు 15

**94.** ఈ క్రింది వారిలో విద్యను ఒక వస్తువుగా పరిగణించిన వారు ఎవరు?
1. కోహెన్ 2. శ్యాముల్సన్
3. గాల్బ్రైత్ 4. T. W షుల్జ్

**95.** బుద్ధుడు బోధించిన అష్టాంగ మార్గాలలో లేనిది?ఏదిగుర్తించండి?
1. మంచి దృష్టి
2. మంచి జీవన విధానం
3. మంచి మనసు
4. మంచి సంకల్పం

1. 1,2,3 మాత్రమే 3. 1,3,4 మాత్రమే
2. 2,3,4 మాత్రమే 4. ఏదికాదు

**96.** ఆర్టికల్46 సంబంధించి సరైన అంశాన్ని గుర్తించండి?
1. షెడ్యూల్ కులాలు తెగల వారి హక్కులను పరిగణలోకి తీసుకోవాలని నిర్దేశిస్తుంది
2. షెడ్యూల్ కులాల తెగల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచిస్తుంది
3. షెడ్యూల్ కులాలు షెడ్యూల్ తెగల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచిస్తుంది
4. పైవేవీ కావు

**97.** జాతీయ బాల కార్మిక ప్రాజెక్టు పాఠశాలలను భారత ప్రభుత్వం ఎప్పుడు ప్రారంభించింది?
1. 1995 డిసెంబర్ 2. 1994 నవంబర్
3. 1995 నవంబర్ 4. 1994 డిసెంబర్

**98.** 2001-2011 దశాబ్ద కాలంలో జననాల రేటు ఎక్కువగా ఉన్న రాష్ట్రాలలో మొదటి మూడు రాష్ట్రాలను గుర్తించండి?
1. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్
2. పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్, రాజస్థాన్
3. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్
4. పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, రాజస్థాన్

**99.** ప్రపంచ ఆరోగ్య దినంను ఏ రోజున నిర్వహిస్తారు?
1. ఏప్రిల్ 7 2. జూన్ 7
3. సెప్టెంబర్ 7 4. డిసెంబర్ 7

**100.** నైతిక విద్య ఆచరణాత్మకం ఉపగమం "అనే గ్రంథాన్ని రచించిన వారు?
1. కె. రాజా రామ్మోహన్రావు
2. కె. రామారావు 3. కె. రాజారావు
4. కె. రామకృష్ణారావు

**జవాబులు :**
37)4, 38)4, 39)1, 40)1, 41)4, 42)4, 43)4, 44)1, 45)4, 46)2, 47)1, 48)2, 49)2, 50)3, 51)2, 52)1, 53)3, 54)2, 55)1, 56)3, 57)1, 58)3, 59)4, 60)4, 61)2, 62)4, 63)2, 64)3, 65)3, 66)4, 67)4, 68)3, 69)4, 70)3, 71)3, 72)2, 73)1, 74)2, 75)4, 76)1, 77)1, 78)2, 79)1, 80)1, 81)2, 82)4, 83)4, 84)1, 85)4, 86)1, 87)1, 88)2, 89)2, 90)4, 91)2, 92)3, 93)1, 94)1, 95)4, 96)2, 97)3, 98)1, 99)1, 100)2

N. Jagadeesh
Content Writer
V. J. Study Circle



## క్విజ్

### భారతదేశంలో జంతు ప్రదర్శన శాలలు

**1.** ఏ జంతు ప్రదర్శన శాల భారతదేశంలో ప్రాధాన్యతగా పెద్దది?
1) ఢిల్లీ జూ 2) మైసూరు జూ
3) అరిగ్నర్ అన్న జంతు ప్రదర్శన శాల (వాండలూర్ జూ)
4) సక్కర్బాగ్ జంతు ప్రదర్శన శాల

**2.** కొల్కతా నగరంలో ఉన్న జంతు ప్రదర్శన శాల ఏది?
1) సంజయ్ గాంధీ జాతీయ ఉద్యానవనం
2) అలీపోర్ జంతు ప్రదర్శన శాల
3) బెన్నర్ఘట్ట జూ
4) నెహ్రూ జంతు ప్రదర్శన శాల

**3.** భారతీయ రైనో, అనే ప్రమాదంలో ఉన్న ప్రాణి, ఏ జంతు ప్రదర్శన శాలలో చూడవచ్చు?
1) నందనకనన్ జంతు ప్రదర్శన శాల
2) కాజిరంగా జాతీయ ఉద్యానవనం
3) అస్సాం రాష్ట్ర జూ
4) వైల్డ్లైఫ్ రీస్క్యూ సెంటర్

**4.** గిర్ జాతీయ ఉద్యానవనం, ఎక్కడ ఉంది, ఇది ఆసియాటిక్ సింహాల కోసం ప్రసిద్ధి చెందింది?
1) రాజస్థాన్ 2) గుజరాత్
3) మహారాష్ట్ర 4) మధ్యప్రదేశ్

**5.** బెన్నర్ఘట్ట బయోలాజికల్ పార్క్ ఏ నగరంలో ఉంది?
1) హైదరాబాద్ 2) బెంగళూరు
3) పూణే 4) చెన్నై

**6.** ఏ జంతు ప్రదర్శన శాల తెలుపు పులుల సంరక్షణ కార్యక్రమానికి ప్రసిద్ధి చెందింది?
1) కన్హా జాతీయ ఉద్యానవనం
2) లక్నో జంతు ప్రదర్శన శాల
3) పిలిభిట్ టైగర్ రిజర్వ్
4) నందన్ కానన్ జంతు ప్రదర్శన శాల

**7.** నెహ్రూ జంతు ప్రదర్శన శాల ఎక్కడ ఉంది?
1) ఢిల్లీ 2) హైదరాబాద్
3) పూణే 4) లక్నో

**8.** రాజస్థాన్లో ఏ జంతు ప్రదర్శనశాల, పులులు మరియు ఇతర జంతువులను సంరక్షించడానికి ప్రసిద్ధి చెందింది?
1) సంజయ్ గాంధీ జాతీయ ఉద్యానవనం
2) రంతంబోర్ జాతీయ ఉద్యానవనం
3) జోధ్పూర్ జూ
4) జైపూర్ జూ

**9.** వాండలూర్ జూ, అరిగ్నర్ అన్న జంతు ప్రదర్శన శాల అని కూడా పిలువబడుతుంది. ఇది ఎక్కడ ఉంది?
1) బెంగళూరు 2) చెన్నై
3) హైదరాబాద్ 4) కొల్కతా

**10.** భారతదేశంలో జంతు ప్రదర్శన శాలలలో ఏది జంతు ప్రదర్శన శాల కాదు?
1) నందన్ కానన్ జూ 2) నెహ్రూ జూ
3) కాజిరంగా జూ 4) వయనాడ్ జూ

**11.** పాట్నా జూ, సంజయ్ గాంధీ బయోలాజికల్ పార్క్ అని కూడా పిలువబడుతుంది, ఏ రాష్ట్రంలో ఉంది?
1) బిహార్ 2) ఉత్తరప్రదేశ్
3) మధ్యప్రదేశ్ 4) అస్సాం

**12.** భారతదేశంలో ఏ జంతు ప్రదర్శన శాల ప్రాథమికంగా రెప్టైల్స్ మరియు యాంప్రిబియన్స్ సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించింది?
1) అలీపోర్ జంతు ప్రదర్శన శాల
2) మద్రాస్ క్రోకోడైల్ బ్యాంక్ ట్రస్ట్
3) మైసూరు జూ
4) ఛట్బిర్ జూ

**సమాధానాలు:**
1)3 , 2)2, 3)3, 4)2, 5)2, 6)4, 7)2, 8)2, 9)2, 10)3, 11)1, 12)2



మండా వెంకట అప్పారావు
హైదరాబాద్

# DSC/TET తెలుగు సాహిత్యం సాహిత్య విమర్శ

## సాహిత్య విమర్శ

**కవి, కావ్యం నిర్వచనాలు , కావ్య హేతువులు:**

(SA/TGT యూనిట్ 3 & PGT యూనిట్ 8)

**కవి:**

- కవికి కావ్యానికి మధ్య సంబంధం విడదీయలేనిది. కవి యొక్క ఉత్పత్తి కావ్యం. కవి యొక్క శ్రమఫలం కావ్యం.
- కవి కళాకారుడు అనుకుంటే కావ్యం కళ. కవి శిల్పి, కావ్యం శిల్పం. దార్శనికుడైన కవి యొక్క దర్శనం కావ్యం.
- "లోకోత్తర వర్ణనా నిపుణః కవిః తస్య కర్మ కావ్యం" అనగా లోకోత్తరంగా వర్ణించేవాడు కవి. అతని కర్మ కావ్యం.
- కవి శబ్దం మొదట వేదాలలో పరమాత్మ పరంగా వాడబడింది.
- వేదమంత్రాలను దర్శించిన, పరమాత్మ సాక్షాత్కారం పొందిన ఋషులకు కవి అనే శబ్దం వాడబడింది.
- "నా నృషిః కురుతే కావ్యం" అనగా ఋషి కానివాడు కావ్య రచన చేయలేడు అని అర్థం.
- "కవి క్రాంతదర్శి" అనగా చర్మచక్షువులకు అతీతమైన విషయాలను కూడా చూడగలిగిన ద్రష్ట అని అర్థం.
- ద్రష్టయైన వాల్మీకి మహర్షి రామాయణ రచనానంతరమే "కవి" అనే కీర్తిని పొందినట్లు భట్టతౌతుడు పేర్కొన్నాడు.
- ప్రతిభాశాలియై నిపుణంగా వర్ణించేవాడు "కవి" అని భామహుడు భావించాడు.
- వేదకాలం నుండి లౌకిక కావ్యాల యుగం వరకూ "దర్శనం" కవికి ఉండాల్సిన ప్రధాన లక్షణంగా కనిపిస్తుంది.
- దర్శన మాత్రం చేత ఎవ్వరూ కవులు కాలేరు. ముందుగా దర్శించిన తర్వాత దర్శించిన దాన్ని వర్ణించగలగాలి.
- దర్శనకు వర్ణన తోడైనప్పుడు కవనం జనిస్తుంది. కవనం చేసేవాడు కవి.

**కావ్యం:**


- కవి యొక్క ఆత్మీయ ముద్రికలు కావ్యాలు. కావ్యాన్ని పరిశీలించి చూస్తే కవి యొక్క అంతరాత్మ మనకు కనిపిస్తుంది.
- కవనీయం(వర్ణన) కావ్యం. కవి కర్మయే కావ్యం. కావ్య సృష్టికర్త కవి.
- కావ్యం , కవిత్వం ఈ రెండు పదాలను ఒకే అర్థంలో వాడుతున్నా ఈ రెండిటిమధ్య స్వల్ప వ్యత్యాసం ఉన్నది.
- గద్యం గానీ, గద్య పద్యాత్మకం గానీ కావ్యం గావొచ్చు. కవిత్వం అంటే కేవలం పద్య రచన.
- సాహిత్యంలో ఛందోబద్ధమైన రచనను కవిత్వం అంటారు.
- కావ్యానికి ప్రధాన ప్రయోజనం ఆనందం. కావ్యం ధర్మ, అర్థ, కామ, మోక్షాలను ప్రసాదిస్తుంది.
- అందుకే నన్నయ "విశ్వశ్రేయః కావ్యం" అన్నారు.

**కావ్యం నిర్వచనాలు:**

1. **భరతుడు-నాట్యశాస్త్రం:** "ఇతివృత్తంతు కావ్యస్య శరీరం పరికీర్తితమ్." (ఇతివృత్తం అనేది కావ్యానికి శరీరం వంటిది.)
2. **దండి-కావ్యాదర్శం:** "ఇష్టార్థ వ్యవచ్ఛిన్న పదావలీ కావ్యం" (రమణీయమైన అర్థంతో కూడిన పదాల సమూహం కావ్యం.)
3. **భామహుడు-భామహాలంకారం:** "శబ్దార్థౌ సహితౌ కావ్యమ్" (సహితాలైన శబ్దార్థాలే కావ్యం.)
4. **రుద్రటుడు-కావ్యాలంకారం:** "శబ్దార్థౌ కావ్యమ్" (శబ్దార్థాలతో కూడుకున్నది కావ్యం.)
5. **వామనుడు-కావ్యాలంకారం:** "కావ్య శబ్దో ఆయం గుణాలంకార సంస్కృతయోః శబ్దర్థయోర్వర్తతే" (గుణాలంకార యుక్తాలైన శబ్దార్థాలే కావ్యం)
6. **ముమ్మటుడు-కావ్యప్రకాశం:** "తదదోషౌ శబ్దార్థౌ సగుణావనలం కృతీపునః క్వాపి" (దోషాలు లేనివి, గుణాలతో కూడినవీ, కొంచెం నిరంకారికాలైనా శబ్దార్థాలు కావ్యం)
7. **విశ్వనాథుడు-సాహిత్య దర్పణం:** "వాక్యం రసాత్మకం కావ్యమ్" (రసాత్మకమైన వాక్యమే కావ్యం)
8. **జగన్నాథుడు-రసగంగాధరం:** "రామణీయార్థ ప్రతిపాదక శబ్ద: కావ్యమ్" (రామణీయమైన అర్థాన్ని ప్రతిపాదించే శబ్దం కావ్యం)
9. **భోజుడు-సరస్వతీ కంఠాభరణం:** "నిర్దోషం గుణవత్కావ్యమలంకారై రలంకృతమ్ రసాత్మకం కవిః కుర్వన్ కీర్తిం ప్రీతించవిందతి సరస్వతీ" (నిర్దోష గుణాలంకార రసవంతమైన వాక్యం కావ్యం)
10. **వాగ్భటుడు:** "సాధు శబ్దార్థ సందర్భం గుణాలంకార భూషితం, స్ఫుటరీతిరసోపేతం కావ్యం కుర్వీత్త కీర్తియే" (సాధు శబ్దార్థ సందర్భం, గుణాలంకార భూషితం, స్ఫుటరీతి, రసోపేతం కావ్యం.)

**కావ్య నిర్వచనాల సమీక్ష:**

- కవి చేసే పని కావ్యం రచించడం. కావ్య రచనలో కవికి ఉన్న సాధనాలు కేవలం శబ్దార్థాలు మాత్రమే.




- అందువల్ల అలంకారికులు శబ్దార్థాల భూమిక మీద కావ్యాన్ని నిర్వచించడానికి పూనుకున్నారు.
- దాదాపు ప్రతీ అలంకారికుడూ కావ్య నిర్వచనం చేశాడు. అందువల్ల కావ్య నిర్వచనాల్లో స్థూలమైన అభిప్రాయ బేధం ఉన్నట్లు కనిపిస్తుంది కానీ మౌలిక కావ్య భావనతో ఏకీభావం ఉందని గమనించవచ్చు.
- **దండి కావ్య నిర్వచనంపై సమీక్ష:** ఆయన కాలం నాటికి కావ్యాత్మ అనే భావన లేదు. అందువల్ల ఆయన చెప్పిన నిర్వచనం కావ్య శరీరానికి సంబంధింపజేయబడింది. కావ్యాల్లో దోషాలు ఉండకూడదు అన్నది ఈయనకున్న ఖచ్చితమైన అభిప్రాయం.
- **బామహుడి కావ్య నిర్వచనంపై సమీక్ష:** "కలసి ఉన్న శబ్దార్థాలే కావ్యము" అన్న నిర్వచనం బట్టి శబ్దార్థాలు కావ్య శరీరం ఐతే అలంకారాలు దాని సౌందర్యాన్ని పెంచేవని బామహుడు భావించినట్లు తెలుస్తుంది.
- **ముమ్మటుడి నిర్వచనం పై సమీక్ష:** దండి లాగే ముమ్మటుడు కూడా దోషాలు లేని కావ్యం ఉండాలని చెబుతూనే అది సుగుణం, సాకారంగా ఉండాలన్న అభిప్రాయాన్ని చెప్పాడు.
- **విశ్వనాథుని నిర్వచనంపై సమీక్ష:** విశ్వనాథుడు దండి, ముమ్మటుల తర్వాత వచ్చి, వీరిద్దరి అభిప్రాయాలను ఖండించాడు. లోకంలో దోషాలు లేకుండా కావ్యమే ఉండదు. దోషాలు లేకుండా ఉండటమే కావ్యత్వం అయితే ధ్వని ప్రాధాన్యం కలిగియున్న చాలా కావ్యాలు కావ్యాలు కాకుండా పోతాయి. అందువల్ల కావ్యానికి ఆత్మ అయిన రసాన్ని ఆధారం చేసుకొని "వాక్యం రసాత్మకం కావ్యం" అన్న నిర్వచనాన్ని కావ్యానికి ఇచ్చాడు. గుణాలు లేకపోతే రసం ఉండదు. కావ్యంలో రసాత్మకమైన ఒక వాక్యం ఉన్నా చాలు అన్నది విశ్వనాథుని భావనగా అభిప్రాయపడొచ్చు.
- జగన్నాథ పండితరాయల నిర్వచనంపై సమీక్ష: ముమ్మటుడు, విశ్వనాథుడు చెప్పిన రెండు నిర్వచనాలనూ ఖండించాడు. దోషం, సుగుణం, సాలంకారం కాకపోయినా వ్యంగ్యార్థంలో ఉన్న ఎన్నో కావ్యాలు ఉత్తమ కావ్యాలుగా పేరు తెచ్చుకున్నాయని చెబుతూ ముమ్మటుని అభిప్రాయాన్ని ఖండించాడు. రసాత్మకమైన వాక్యం కావ్యమైతే రసం లేని వస్తు, అలంకార ధ్వనులతో ఉన్న కావ్యాలు కావ్యాలు కాకుండా పోవలసి వస్తుందని విశ్వనాథుని నిర్వచనాన్ని ఖండించాడు. "రమణీయమైన అర్థాన్ని ప్రతిపాదించే శబ్దం కావ్యం అవుతుందని జగన్నాథుని నిర్వచనం. ఈ నిర్వచనం ద్వారా భావ ప్రధానమైన రచనలు కూడా కావ్యత్వాన్ని పొందుతాయని చెప్పినట్లు మనం గుర్తించాలి. జగన్నాథుని ఈ నిర్వచనం వల్ల వచన కవితా సంపుటాలు, గేయాలు, పద్య ఖండిక వంటివి అన్నీ కావ్యత్వాన్ని పొందుతాయి. ప్రాచీన కాలంలోని ముక్తకాలు, ఆధునిక యుగంలోని మినీ కవిత వంటివన్నీ జగన్నాథుని నిర్వచనం వల్ల కావ్యత్వాన్ని పొందే అవకాశం ఏర్పడింది.

**పాశ్చాత్యుల కవిత్వ నిర్వచనాలు:**

- కావ్యాన్ని పాశ్చాత్యులు 'కవిత్వం' అన్నారు.
- భారతీయులు అలంకారం, గుణం, రీతి, రసం, ధ్వని వంటి అంశాలను గురించి నిశితంగా పరిశీలించారు. పాశ్చాత్యులు అంతటి ప్రయత్నం చెయ్యకపోయినా వాళ్ళ నిర్వచనాల్లో అలంకార ప్రాధాన్యం, రస ప్రాధాన్యం ఉన్నట్లు గుర్తించవచ్చు.

అలంకార మతాన్ని ప్రధానంగా భావించి పలువురు పాశ్చాత్యులు నిర్వచించిన నిర్వచనాలివి ః

1. P.B. Shelly (పి.బి. షెల్లీ) : "Poetry in a General Sense may be defined as the expression of the Imagination" (అని నిర్వచించెను. భావ వ్యక్తీకరణమే కవిత్వమని ఇతని నిర్వచనం.
2. Edgar Allan Poe (ఎడ్గర్ ఎలెన్ పొ) : "Poetry is the rhythomic creation of beauty" కవిత్వమనగా సౌందర్యమును లయాత్మకంగా సృష్టించుట అని నిర్వచించెను.
3. Macaulay (మెకాలే) : "The art of employing words in such a manner as to produce an illusion on the imagination" (భావనకు ఒక విధమైన భ్రాంతిని కలిగించేటట్లు పదాలను ఉపయోగించటమే కవిత్వం) అని చెప్పెను.
4. Hazlitt (హజ్లిట్ లేదా హగ్లిట్) : "Poetry is the language of the imagination and emotions". (తన భావనను (ప్రతిరూపంగా) ప్రకటించే భాషే కవిత్వం. భావావేశ, భావనల శబ్ద స్వరూపమే కవిత్వమని) నిర్వచించెను.

రసమతాన్ని ప్రధానంగా భావించి పలువురు పాశ్చాత్యుల నిర్వచనాలివి ః

1. John Stuart Mill (జాన్ స్టువార్ట్‌మిల్) : "What is poetry, but the thoughts and words in which emotion spontaneously embodies itself" (భావావేశం అప్రయత్నంగా మూర్తిభవించి ఉండే పదాలు భావాలు కవిత్వంగాక ఇంకేమిటి?) అని నిర్వచించాడు.
2. Words Worth (వర్డ్స్ వర్త్) : "Poetry is the spontaneous overflow of powerful feelings" (శక్తివంతమైన భావాలు సహజంగా ఉప్పొంగటమే కవిత్వం).
3. John Cable (జాన్ కేబుల్) : "Poetry s vent for over charged feelings" (ఉప్పొంగిపోవు భావ ప్రవాహ పరివాహమే కవిత్వం).

**కావ్య హేతువులు ః**

ప్రకృతిలో గాని ప్రపంచంలో గాని కారణం లేకుండా ఏ కార్యం జరగదు. ప్రతీదీ హేతుబద్ధంగానే జరుగుతుంది. కవిత్వం పుట్టుక కూడా అంతే. భారతీయ అలంకారికులు ప్రతిభ, వ్యుత్పత్తి, అభ్యాసం అనే మూడింటిని కావ్య హేతువులుగా పేర్కొన్నారు.

1) **ప్రతిభ** ః మమ్మటుడు, రాజశేఖరుడు ప్రతిభను 'శక్తి' అన్నారు. అభినవ గుప్తుడు ప్రతిభ అన్నాడు. భట్టతౌతుడు నవనవోన్మేషశాలిని అయిన ప్రజ్ఞయే ప్రతిభ అని చెప్పాడు. ఈ ప్రజ్ఞ లేకపోతే ఒక వ్యక్తి గొప్ప కావ్యాన్ని రచించలేడు. శక్తి, ప్రజ్ఞ, ప్రతిభ అన్నవి పర్యాయపదాలు. జగన్నాథ పండితరాయలు ఈ ప్రతిభకు రెండు కారణాలను నిరూపించాడు.

1) వ్యుత్పత్తి అభ్యాసాల వల్ల ఏర్పడిన ప్రతిభ.

2) దేవతానుగ్రహం వలన ఏర్పడిన ప్రతిభ అని వాటిని వింగడించాడు.

'రచయిత చైతన్యం కేవలం భౌతిక జగత్తును ప్రతిఫలించదు. దానిని సృష్టించదు' అంటాడు లెనిన్. ఇందుకు ప్రతిభ ప్రధాన కారణం.

2) **వ్యుత్పత్తి** ః కవి స్థల కాలబద్ధమైన జీవితాన్ని అనుభవించి, అధ్యయనం చేసి పొందే జ్ఞానం వ్యుత్పత్తి. కవి అధ్యయనం ద్వారా అనేక సామాజికాంశాలను అర్థం చేసుకుంటాడు. శాస్త్రాలను తెలుసు కుంటాడు. సాహిత్యరహస్యాలను అవగతం చేసుకుంటాడు. భాషా పాటవం సంపాదిస్తాడు. ఇవన్నీ కలిసి వ్యుత్పత్తి అవుతాయి. కవికి ఇతర కళల పరిజ్ఞానం ఉండడం కూడా మంచిది. గుడ్ హార్ట్ రెండెల్ "Some general knowledge of all the Art is soil in which particular knowledge is any one of them should be painted if it is to flourish and bear fruit" అని సూచించాడు.

రచనకు రక్తమాంసాలు చేకూర్చి ఒక రూపాన్ని సంతరింపజేయడానికి ప్రతిభతో పాటు వ్యుత్పత్తి కూడా అవసరం.

3) **అభ్యాసం** ః అభ్యాసం కూసు విద్య అని సామెత. 'అనగననగ రాగమతిశయిల్లుచునుండు' అన్నాడు వేమన. 'సాధనమున పనులు సమకూరు ధరలోన' అన్నది మరోసూక్తి. కావ్యరచనలో నిరంతర అభ్యాసం కవిని ఉత్తమ కావ్య నిర్మాణధ్యక్షుని చేస్తుంది. సాధారణ జీవితంలోనే సాధన జీవితానికి సానబెడుతుంది. కావ్య రచనా విషయంలోనూ అంతే. కావ్య సృష్టికి కవికి స్వతహాగా ప్రతిభ ఉంటే వ్యుత్పత్తి, అభ్యాసాలు దానినిమెరుగుపరచుకోవడానికి అవసరం అవుతాయి. కేవలం ప్రతిభ ఉండి మిగతా రెండు లేకపోయినా, వ్యుత్పత్తి, అభ్యాసాలుండి ప్రతిభ లేకున్నా కావ్య నిర్మాణం జరగదు.



సుమన్ శేపాన, (ఎం.ఎ, బి.ఎడ్),
విషయ నిపుణులు
శ్రీకాకుళం జిల్లా.

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

2025 ROUND UP january

(గత సంచిక తరువాయి.....)

**84. నోర్డ్ స్ట్రీమ్ పైప్‌లైన్ ఏ సముద్రం కింద నిర్మించ బడింది?**

1. ఎర్ర సముద్రం 2. బాల్టిక్ సముద్రం
3. అరేబియా సముద్రం 4. నల్ల సముద్రం

**85. ఏ భారత నౌకాదళ నౌక (INS) బహుళజాతి వ్యాయామం LA పెరోస్ యొక్క నాల్గవ ఎడిషన్‌లో పాల్గొంది?**

1. INS సూరత్ 2. INS కోల్‌కతా
3. INS ముంబై 4. INS విక్రాంత్

**86. స్టార్టప్‌ల కోసం ఫండ్స్ (FFS) పథకం ఏ సంస్థ ద్వారా నిర్వహించబడుతుంది?**

1. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI)
2. నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (NABARD)
3. స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (SIDBI)
4. ఆర్థిక మంత్రిత్వ శాఖ

**87. పాలము టైగర్ రిజర్వ్ ఏ రాష్ట్రంలో ఉంది?**

1. మహారాష్ట్ర 2. కర్ణాటక
3. బీహార్ 4. జార్కండ్

**88. కలరిపయట్టు ఏ రాష్ట్రానికి చెందిన సాంప్రదాయ యుద్ధ కళ?**

1. తమిళనాడు 2. కేరళ
3. కర్ణాటక 4. మహారాష్ట్ర

**89. సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (CRPF) డైరక్టర్ జనరల్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?**

1. జ్ఞానేంద్ర ప్రతాప్ సింగ్
2. అఖిలేష్ సిన్హా 3. దీపక్ కుమార్
4. రవిదీప్ సింగ్

**90. నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (NDRF) ఏ మంత్రిత్వ శాఖ క్రింద పనిచేస్తుంది?**

1. రక్షణ మంత్రిత్వ శాఖ
2. హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ
3. జల శక్తి మంత్రిత్వ శాఖ
4. విదేశీ మంత్రిత్వ శాఖ

**91. నేషనల్ అడ్వాన్స్‌డ్ సర్ఫేస్-టు-ఎయిర్ మిసైల్ సిస్టమ్స్ (NASAMS)ని యునైటెడ్ స్టేట్స్ మరియు ఏ దేశం సంయుక్తంగా అభివృద్ధి చేశాయి?**

1. ఫ్రాన్స్ 2. నార్వే
3. గ్రీస్ 4. ఆస్ట్రేలియా

**92. 2024-25 విజయ్ హజారే ట్రోఫీని ఏ క్రికెట్ జట్టు గెలుచుకుంది?**

1. కర్ణాటక 2. తమిళనాడు
3. హిమాచల్ ప్రదేశ్ 4. రాజస్థాన్

**93. ఇటీవల వార్తలలో కనిపించిన "ఆస్ట్రలోపిథెకస్" అంటే ఏమిటి?**

1. అంతరించిపోయిన ప్రైమేట్స్ యొక్క జాతి
2. చేపల చరిత్రపూర్వ జాతి
3. సాంప్రదాయ నీటిపారుదల సాంకేతికత
4. కొత్తగా కనుగొనబడిన కప్ప జాతులు

**94. బ్లడ్ క్యాన్సర్ చికిత్స కోసం 2వ లివింగ్ డ్రగ్ క్వార్టెమీని ఏ సంస్థ ఆమోదించింది?**

1. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ICMR)
2. సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (CDSCO)
3. ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, న్యూ ఢిల్లీ
4. ఆరోగ్యం , కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ

**95. ప్రళయ్ క్షిపణిని ఏ సంస్థ అభివృద్ధి చేసింది?**

1. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ISRO)
2. రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (DRDO)
3. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (HAL)
4. భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (BDL)

**96. ఏ రాష్ట్ర ప్రభుత్వం దీనదయాళ్ ఉపాధ్యాయ్ భూమిహీన్ కృషి మజ్దూర్ కళ్యాణ యోజనను ప్రారంభించింది?**

1. ఆంధ్రప్రదేశ్ 2. ఛత్తీస్‌గఢ్
3. కర్ణాటక 4. కేరళ

**97. వార్తల్లో కనిపించే వైగై నది ఏ రాష్ట్రంలో ఉంది?**


1. కేరళ 2. కర్ణాటక
3. తమిళనాడు 4. మహారాష్ట్ర

**98. ఇండియా ఓపెన్ 2025 బ్యాడ్మింటన్ టైటిళ్లను వరుసగా పురుషుల మరియు మహిళల ఎవరు గెలుచుకున్నారు?**

1. విక్టర్ ఆక్సెల్సెన్ మరియు యాన్ సే-యంగ్
2. లీ చెయుక్ యియు మరియు పోర్న్‌పావీ చోచువాంగ్
3. గోహ్ స్జె ఫీ మరియు అరిసా ఇగరాషి
4. నూర్ ఇజ్జింగ్ మరియు కిమ్ హ్యె జాంగ్

**99. డైమండ్ ఇంప్రెస్ట్ ఆథరైజేషన్ (DIA) పథకాన్ని ఏ మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టింది?**

1. గనుల మంత్రిత్వ శాఖ




2. వాణిజ్యం మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ
3. ఆర్థిక మంత్రిత్వ శాఖ
4. హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ

**100. 1వ అంతర్జాతీయ ఒలింపిక్ పరిశోధన సదస్సుకు ఆతిథ్యం ఇస్తున్న భారతదేశంలోని రాష్ట్రం ఏది?**

1. కేరళ 2. మహారాష్ట్ర
3. గుజరాత్ 4. కర్ణాటక

**101. వార్తల్లో కనిపించిన ఇబు పర్వతం ఏ దేశంలో ఉంది?**

1. ఇండోనేషియా 2. వియత్నాం
3. మలేషియా 4. ఈజిప్ట్

**102. ఖేలో ఇండియా వింటర్ గేమ్స్ (KIWG) 2025 ఎక్కడ నిర్వహించబడింది?**

1. అస్సాం మరియు అరుణాచల్ ప్రదేశ్
2. లడఖ్ మరియు జమ్మూ & కాశ్మీర్
3. న్యూఢిల్లీ
4. ఉత్తరాఖండ్ మరియు హిమాచల్ ప్రదేశ్

**103. మన్నన్ కమ్యూనిటీ ప్రధానంగా ఏ రాష్ట్రంలో ఉంది?**

1. మహారాష్ట్ర 2. తమిళనాడు
3. కేరళ 4. కర్ణాటక

**104. 2025 సంవత్సరానికి సుభాష్ చంద్రబోస్ ఆపద ప్రబంధన్ పురస్కారాన్ని ఏ సంస్థకు అందించారు?**

1. ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ (INCOIS)
2. భారత వాతావరణ శాఖ (IMD)
3. నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (NDRF)
4. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (GSI)

**105. గ్లోబల్ ఫైర్‌పవర్ ఇండెక్స్ 2025లో భారతదేశం ర్యాంక్ ఎంత?**

1. మొదటిది 2. రెండవది
3. మూడవది 4. నాల్గవది

**106. ఇటీవల మారిషస్‌లో హైడ్రోగ్రాఫిక్ సర్వే నిర్వహించిన భారత నౌకాదళం ఏది?**

1. INS విరాట్ 2. INS సర్వేక్షక్
3. INS కల్వరి 4. INS సరయు

**107. ఇటీవల వార్తల్లో కనిపించిన గులియన్-బారే సిండ్రోమ్ (GBS) అంటే ఏమిటి?**

1. జన్యుపరమైన రుగ్మత
2. నాడీ సంబంధిత రుగ్మత
3. ఆటో ఇమ్యూన్ ఆర్థరైటిస్ రకం
4. పైవేవీ కావు

**108. ప్రతి సంవత్సరం ఏ రోజును అంతర్జాతీయ విద్యా దినోత్సవంగా పాటిస్తారు?**

1. 24 జనవరి 2. 25 జనవరి
3. 26 జనవరి 4. 27 జనవరి

**109. టైఫూన్ క్షిపణి వ్యవస్థను ఏ దేశం అభివృద్ధి చేసింది?**

1. రష్యా 2. ఫ్రాన్స్
3. జపాన్ 4. యునైటెడ్ స్టేట్స్

**110. వార్తల్లో కనిపించే విక్టోరియా సరస్సు ఏ దేశాలకు సరిహద్దుగా ఉంది?**

1. టాంజానియా, కెన్యా మరియు రువాండా
2. కెన్యా, ఉగాండా మరియు టాంజానియా
3. ఉగాండా, బురుండి మరియు టాంజానియా
4. కెన్యా, రువాండా మరియు ఉగాండా

**111 ఏ రాష్ట్ర ప్రభుత్వం "సమ్మాన్ సంజీవని" యాప్‌ను ప్రారంభించింది?**

1. హర్యానా 2. మధ్యప్రదేశ్
3. గుజరాత్ 4. రాజస్థాన్

**112. సైబర్ సెక్యూరిటీ కోఆపరేషన్‌పై రెండవ బిమ్స్‌టెక్ ఎక్స్‌పర్ట్ గ్రూప్ మీటింగ్‌ను భారతదేశం ఏ నగరంలో నిర్వహించింది?**

1. హైదరాబాద్ 2. చెన్నై
3. న్యూఢిల్లీ 4. బెంగళూరు

**113. నహర్‌ఘర్ వన్యప్రాణుల అభయారణ్యం ఏ రాష్ట్రంలో ఉంది?**

1. ఉత్తర ప్రదేశ్ 2. రాజస్థాన్
3. గుజరాత్ 4. కర్ణాటక

**114. ఫిస్కల్ హెల్త్ ఇండెక్స్ 2025ను ఏ సంస్థ ప్రచురించింది?**

1. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
2. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా
3. నీతి ఆయోగ్
4. ప్రపంచ బ్యాంకు

**115. వార్తల్లో కనిపించే పాంగ్సౌ పాస్ ఏ రెండు దేశాల మధ్య ఉంది?**

1. భారతదేశం మరియు భూటాన్
2. చైనా మరియు నేపాల్
3. భారతదేశం మరియు మయన్మార్
4. భారతదేశం మరియు బంగ్లాదేశ్

**116. రామ్‌సర్ కన్వెన్షన్ కింద గుర్తింపు పొందిన చిత్తడి నేల నగరాల జాబితాలో ఇటీవల ఏ రెండు భారతీయ నగరాలు చేరాయి?**

1. కటక్ మరియు రోపర్
2. అహ్మదాబాద్ మరియు కోల్‌కతా
3. ఇండోర్ మరియు ఉదయపూర్
4. భోపాల్ మరియు జైసల్మేర్

**117. అధునాతన టోవ్డ్ ఆర్టిలరీ గన్ సిస్టమ్ (ATTAGS)ని ఏ సంస్థ అభివృద్ధి చేసింది?**

1. రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (DRDO)
2. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ISRO)
3. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (HAL)
4. భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (BDL)

**118. కప్పతగుడ్డ కొండల వద్ద ఇటీవల కనిపించిన వైట్-నేప్డ్ టైట్ పక్షి ఏ దేశానికి చెందినది?**

1. ఆస్ట్రేలియా 2. రష్యా
3. భూటాన్ 4. భారతదేశం

**119. ఇటీవల ఏ నగరం ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (IWAI) యొక్క ఆరవ ప్రాంతీయ కార్యాలయంగా మారింది?**

1. భోపాల్ 2. వారణాసి
3. చెన్నై 4. గోరఖ్‌పూర్

**120. Clari-5 యొక్క NCRP ఇంటిగ్రేషన్ సొల్యూషన్‌ను అమలు చేసిన మొదటి భారతీయ బ్యాంక్ ఏది?**

1. పంజాబ్ నేషనల్ బ్యాంక్
2. బ్యాంక్ ఆఫ్ బరోడా
3. బ్యాంక్ ఆఫ్ ఇండియా
4. కెనరా బ్యాంక్

**121. మొదటి రైసినా మిడిల్ ఈస్ట్ కాన్ఫరెన్స్‌కు హోస్ట్‌గా ఉన్న నగరం ఏది?**

1. అబుదాబి 2. రియాద్
3. కైరో 4. బీరుట్

**122. గృహ వినియోగ వ్యయ సర్వే (HCES)ని ఏ మంత్రిత్వ శాఖ ప్రచురించింది?**

1. ఆర్థిక మంత్రిత్వ శాఖ
2. స్టాటిస్టిక్స్ మరియు ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ మంత్రిత్వ శాఖ
3. వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ
4. గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ

**జవాబులు :**


| | | | | |
|---|---|---|---|---|
| 84)2 | 85)3 | 86)3 | 87)4 | 88)2 |
| 89)1 | 90)2 | 91)2 | 92)1 | 93)1 |
| 94)2 | 95)2 | 96)2 | 97)3 | 98)1 |
| 99)2 | 100)3 | 101)1 | 102)2 | 103)3 |
| 104)1 | 105)4 | 106)2 | 107)2 | 108)1 |
| 109)4 | 110)2 | 111)1 | 112)3 | 113)2 |
| 114)3 | 115)3 | 116)3 | 117)1 | 118)4 |
| 119)2 | 120)1 | 121)1 | 122)2 | |

Dr. P. Harish,
Director
Perfect Academy,
Hyderabad.



# AP/TG TET, DSC స్పెషల్

# బయాలజీ




## ప్రసరణ - పదార్థ రవాణా వ్యవస్థ

**1. గుండెకు పై భాగంలో కుడివైపున ఉండే అతిపెద్ద రక్తనాళాన్ని ఏమంటారు?**
1. ఊర్ధ్వ బృహత్సిర 2. పుపుస మహాసిర
3. అథోబృహత్సిర 4. పుపుస మహాధమని

**2. గుండెకు కుడివైపు దిగువ భాగంలో కనిపించే అతిపెద్ద సిరను ఏమంటారు?**
1. ఊర్ధ్వ బృహత్సిర 2. పుపుస మహాసిర
3. అథోబృహత్సిర 4. పుపుస మహాధమని

**3. గుండెలోని కుడికర్ణికలోనికి తెరుచుకొనే రక్తనాళాలు**
ఎ. పుపుససిర బి. పుపుస మహాధమని
సి. అథోబృహత్సిర డి. హృదయసిర
ఇ. దైహిక మహాధమని ఎఫ్. హృదయం
1. ఎ,డి,జి 2. సి,డి,జి
3. ఎ,సి,డి,జి 4. సి,డి,ఇ,జి

**4. ధమని మరియు సిర అడ్డుకోతలో పై నుండి క్రిందకు వరుసగా కనడునది?**
1. తంతయుతపొర-కండరపొర-కుహారం-ఎండోథీలియం
2. తంతయుతపొర-ఎండోథీలియం-కుహరం-కండరపొర
3. కండరపొర-తంతయుతపొర-కుహారం-ఎండోథీలియం
4. కండరపొర-ఎండోథీలియం-కుహారం-తంతయుతపొర

**5. రక్తానికి, శరీరభాగాలకు మధ్య సమన్వయకర్తగా పనిచేయునది?**
1. ధమనులు 2. సిరలు
3. రక్తకేశ నాళికలు 4. శోషరసనాళాలు

**6. జఠరికలు డయాస్టోల్ చెందినపుడు రక్తం ఎక్కడికి పంపిణీ అగును?**
1. గుండె నుండి శరీర భాగాలకు
2. శరీర భాగాల నుండి గుండెకు
3. గుండె నుండి రక్తనాళాలకు
4. పంపిణీ అవదు.

**7. కుడి జఠరిక నుండి బయలుదేరు రక్తనాళాన్ని ఏమంటారు?**
1. పుపుస మహాసిర
2. పుపుస మహాధమని
3. దైహిక మహాధమని 4. అథోబృహత్సిర

**8. ఈ క్రింది వానిలో కవాటాలు కలిగి ఉన్నది?**
1. హృదయం-సిరలు
2. సిరలు, శోషరస నాళాలు, రక్తకేశ నాళికలు
3. హృదయం, శోషరస నాళాలు, రక్తకేశ నాళికలు
4. సిరలు, హృదయం, శోషరస నాళాలు

**9. ఒక హృదయ స్పందనలో ఎన్ని దశలు ఉంటాయి?**
1. 1 2. 2 3. 3 4. 4


**10. కణజాలాలకు రక్తానికి మధ్య ప్రధానమైన సంధాన పదార్థంలో పనిచేయునది?**
1. ప్లాస్మా 2. సీరం
3. శోషరసం 4. ల్యూకోసైట్స్

**11. శోషరస వ్యవస్థను ఏ వ్యవస్థకు సమాంతర వ్యవస్థవ పనిచేయును?**
1. ధమని వ్యవస్థ 2. సిర వ్యవస్థ
3. రక్తకేశ నాళిక వ్యవస్థ 4. పైవన్నీ

**12. ఘనపదార్థాలు లేని రక్తాన్ని ఏమంటారు?**
1. ప్లాస్మా 2. సీరం
3. శోషరసం 4. కణద్రవ్యం

**13. మొట్టమొదటిసారిగా ప్రసరణ మాధ్యమంగా రక్తం ఏ జీవులలో ఏర్పడినది?**
1. నిడేరియా 2. ప్లాటీహెల్మింథీస్
3. నిమాటీ హెల్మింథిస్ 4. అనెలిడా

**14. రక్తం గడ్డకట్టకుండానే సేకరించగలిగే రక్తంలోని అంశం?**
1. ప్లాస్మా 2. సీరం
3. శోషరసం 4. కణద్రవ్యం




**15. సంవృత రక్త ప్రసరణ వ్యవస్థ కలిగి ఉండని జీవులు**
1. అనెలిడ 2. ప్లాటీ హెల్మింథీస్
3. నిమాటీ హెల్మింథీస్
4. చాలా మొలాస్కా జీవులు

**16. క్రింది వానిలో ఘన రూపంలో ఉండునది?**
1. ప్రోత్రాంబిన్ 2. త్రాంబిన్
3. ఫైబ్రినోజన్ 4. ఫైబ్రిన్

**17. త్రాంబిన్ యొక్కవిధి?**
1. ప్రోత్రాంబిన్‌ను థ్రాంబోకైనేజ్‌గా మార్చును.
2. ఫైబ్రినోజన్‌ను ఫైబ్రిన్‌వ మార్చును.
3. త్రాంబిన్‌ను ప్రోత్రాంబిన్‌గా మార్చును.
4. ఫైబ్రిన్‌ను ఫైబ్రినోజన్‌గా మార్చును.

**18. రక్తఫలికలు విడుదల చేయునది?**
1. త్రాంబిన్ 2. థ్రాంబోకైనేజ్
3. ప్రోత్రాంబిన్ 4. ఫైబ్రినోజన్

**19. సిస్టోలిక్ పీడనాన్ని ఎప్పుడు కొలుస్తారు?**
1. కర్ణికలు సంకోచించినపుడు
2. జఠరికలు సంకోచించినపుడు
3. కర్ణికలు, జఠరికలు సంకోచించినపుడు
4. జఠరికలు సడలి రక్తాన్ని నింపుకొనేటపుడు

**20. డయాస్టోలిక్ పీడనాన్ని ఎప్పుడు కొలుస్తారు?**
1. కర్ణికలు సడలినపుడు
2. జఠరికలు సడలినపుడు
3. కర్ణికలు, జఠరికలు సడలినపుడు
4. జఠరికలు సంకోచించి రక్తాన్ని పంపినపుడు

**21. ప్రపంచ ఆరోగ్య సమస్యల లెక్కల ప్రకారము హిమోగ్లోబిన్ స్థాయి ఎంత ఉండాలి?**
1. 110-115 గ్రా./లీ.
2. 110-120 గ్రా/లీ
3. 115-130 గ్రా/లీ
4. 115-120 గ్రా/లీ

**22. $Rh^+$ వ్యక్తి $Rh^-$ స్త్రీని వివాహం చేసుకున్నప్పుడు పుట్టే పిల్లలు కలిగి ఉండే రక్తవర్గము?**
1. అందరూ $Rh^+$ పిల్లలు
2. అందరూ $Rh^-$ పిల్లలు
3. $Rh^+$ లేదా $Rh^-$ పిల్లలు
4. సగంమంది $Rh^+$ మరియు సగం మంది $Rh^-$ పిల్లలు.

**23. జీవ శాస్త్రవేత్తలు పచ్చపురుగులు (ఎపిడ్స్) ద్వారా దేనిని అధ్యయనం చేసారు?**
ఎ. మొక్కలలో ఆహార పదార్థాల రవాణా
బి. పోషక కణజాలాల గురించి
సి. దారువు గురించి
1. ఎ 2. ఎ,బి
3. బి,సి 4. ఎ,బి,సి

**24. దగ్గరి సంబంధీకుల మధ్య వివాహాలు జరగటం వలన పిల్లల్లో ఈ వ్యాధిగ్రస్తులు ఎక్కువగా ఉంటారు?**
1. తలసేమియా మేజర్
2. తలసేమియా మైనర్
3. హీమోఫీలియా 4. అనీమియా

**25. ఎపిడ్స్ పాయువు నుండి వెలుపలకి వచ్చే చిక్కటి ద్రవరూపంలో ఉండే చక్కెరను ఏమంటారు?**
1. హని-న్యూ 2. హని-మ్యూ
3. హని-డ్యూ 4. హని-షుగర్

**26. బ్రౌనియర్ చలనం వేటిలో జరుగుతుంది?**
1. ఏకకణ జీవులు 2. బహుకణ జీవులు
3. మానవులు
4. ఏకకణ, బహుకణ జీవులు మరియు మానవులు

**27. జఠరికలు సంకోచానికి పట్టే సమయం?**
1. 0.11 - 0.14 సె. 2. 0.13-0.14 సె.
3. 0.27-0.32 సె 4. 0.27-0.35 సె.

**28. సిరలలోని రక్తం, శోషరస నాళాలలోని శోషరసం గుండె వైపుకు నెట్టబడడానికి కారణం?**
1. హృదయ సిస్టోల్ 2. హృదయ డయాస్టోల్ 3. హృదయ సిస్టోల్, డయాస్టోల్ 4. అస్థి కండరాల సంకోచం.

**29. కణాంతర ప్రసరణ వ్యవస్థను కలిగి ఉన్న జీవులు?**
1. ఏకకణ జీవులు 2. బహుకణ జీవులు
3. మానవులు
4. ఏకకణ, బహుకణ, మానవులు

**30. హృదయ స్పందనలో 'లబ్' అనే శబ్దం ఎప్పుడు వస్తుంది?**
1. కర్ణికల సిస్టోల్ - అగ్రత్రయ, అగ్రద్వయ కవాటాలు మూసుకోవడం
2. జఠరికలు సిస్టోల్-అగ్రతయ, అగ్రద్వయ కవాటాలు మూసుకోవడం
3. కర్ణికల డయాస్టోల్ - అగ్రత్రయ, అగ్రద్వయ కవాటాలు మూసుకోవడం
4. జఠరికలు డయాస్టోల్ - అగ్రత్రయ, అగ్రద్వయ కవాటాలు మూసుకోవడం.

**జవాబులు :**
1)1, 2)3, 3)2, 4)1, 5)3, 6)4, 7)3, 8)4, 9)3, 10)3, 11)2, 12)3, 13)4, 14)1, 15)4, 16)4, 17)2, 18)2, 19)2, 20)2, 21)4, 22)3, 23)2, 24)4, 25)3, 26)4, 27)4, 28)4, 29)4, 30)2



D. Sai Sree Reddy
Content Writer

## రచనలకు ఆహ్వానం

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

**భారతరత్న పొందిన మహిళలు**
1. ఇందిరా గాంధీ -1971
2. మదర్ తెరిసా - 1980
3. అరుణ అసఫ్ అలీ -1997
4. M. S సుబ్బలక్ష్మి -1998
5. లతా మంగేష్కర్ -2001

**రాష్ట్రపతిగా పనిచేసిన మహిళలు :**
1. శ్రీమతి ప్రతిభ పాటిల్ - 2007-2012
2. ద్రౌపతి ముర్ము-2022 -

☯ ఆస్కార్ అవార్డు పొందిన తొలి భారతీయ వ్యక్తి , ఏకైక భారతీయ మహిళ - భాను అతయ్య.
☯ ప్రస్తుతం కేంద్ర ఆర్థిక మంత్రి- నిర్మల సీతారామన్ (2019)
☯ ప్రస్తుతం ఢిల్లీ ముఖ్యమంత్రి - రేఖా గుప్త (2025)
☯ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తున్న మహిళల సంఖ్య=11
☯ ప్రస్తుతం సుప్రీంకోర్టులో పని చేస్తున్న మహిళా న్యాయమూర్తిల సంఖ్య=4
☯ సుప్రీంకోర్టు మొదటి మహిళా న్యాయమూర్తి - ఫాతిమా బివి.
☯ INC కీ అధ్యక్షత వహించిన మొదటి మహిళ- అనిబిసెంట్
☯ INC కీ అధ్యక్షత వహించిన మొదటి భారతీయ మహిళ- సరోజినీ నాయుడు.
☯ అంతరిక్షంలోకి వెళ్లిన మొదటి భారతీయ మహిళ - కల్పనా చావ్లా (1997)
☯ భారతరత్న పొందిన మొదటి మహిళా సంగీత విద్వంసరాలు- M. S సుబ్బలక్ష్మి
☯భారతదేశపు మొదటి మహిళా ఐపీఎస్ అధికారి- కిరణ్ బేడీ
☯ బుకర్ ప్రైజ్ అందుకున్న మొదటి భారతీయ మహిళ- అరుంధతి రాయ్.

- N.Jagadeesh
V. J. Study Circle

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**మార్చి 10 - మార్చి 16**

- భారత ప్రధాన మంత్రి మోదీకి మారిషస్ ప్రభుత్వం ఆ దేశ అత్యున్నత పురస్కారాన్ని ప్రకటించింది. మారిషస్ పర్యటనలో మోదీ ఆదేశ అధ్యక్షుడు ధరమ్ గోకుల్‌తో భేటీ అయ్యారు. ఆయనకు కుంభమేళా పవిత్ర గంగా జలాన్ని బహుమతిగా ఇచ్చారు.
- కెనడా ప్రధాన మంత్రిగా మాజీ సెంట్రల్ బ్యాంకర్ మార్క్ కార్నీ బాధ్యతలు చేపట్టారు. ఆయన మంత్రివర్గంలో ఇద్దరు భారత సంతతి ఎంపీలు ఇండో-కెనడియన్ అనిత ఆనంద్, ఢిల్లీలో జన్మించిన కమల్ లకు స్థానం లభించింది.
- ఎర్రసముద్రంలో వాణిజ్య నౌకలే లక్ష్యంగా యెమెన్ తిరుగుబాటు దళం హౌతీలు దాడులు చేస్తుండటంతో యెమెన్ రాజధాని సనాలోని హౌతీల స్థావరాలపై యుద్ధ విమానాలు, క్షిపణులతో అమెరికా భీకర దాడి చేసింది. ఈ దాడుల్లో 24 మంది ప్రాణాలు కోల్పోయారు.
- 2026లో మార్స్ మిషన్ చేపట్టనున్నట్టు స్పేస్ ఎక్స్ వ్యవస్థాపకుడు, సీఈవో ఎలాన్ మస్క్ వెల్లడించారు.
- చైనా అత్యాధునిక వేగవంతమైన డ్యూయల్-ట్రాక్ రాకెట్ స్లెడ్‌ను విజయవంతంగా పరీక్షించింది.
- రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో 30 రోజుల కాల్పుల విరమణకు అమెరికా చేసిన ప్రతిపాదనకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సూత్రప్రాయంగా అంగీకారం తెలిపారు.
- డ్రగ్గీలను కాల్చి చంపిన కేసులో ఫిలిప్పీన్స్ మాజీ అధ్యక్షుడు రోడ్రిగో డ్యుటెర్టీని అరెస్టు చేశారు
- ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాద సంస్థ ఐఎస్ఐఎస్ గ్లోబల్ ఆపరేషన్స్ చీఫ్ అబ్దల్లా మక్కి ముస్లి అల్ రిఫాయి అమెరికా నిర్వహించిన వైమానిక దాడిలో హతమయ్యాడు.
- కెనడా, మెక్సికో, చైనాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు వాణిజ్య యుద్ధాలకు నాంది పలకడంతోపాటు అమెరికా వస్తువులకు వ్యతిరేకంగా 'బాయ్‌కాట్ అమెరికా' పేరిట ప్రపంచవ్యాప్తంగా ఉద్యమానికి దారితీశాయి.
- సునీతా విలియమ్స్ బృందం కోసం అంతరిక్షానికి చేరుకున్న స్పేస్‌ఎక్స్ క్రూ 10 డాకింగ్ విజయవంతమైంది.

## రాష్ట్రీయం

**మార్చి 10- మార్చి 16**

- ప్రముఖ శాస్త్రీయ సంగీత గాయకులు, టీటీడీ ఆస్థాన విద్వాంసుడు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ (76) కన్నుమూశారు.
- వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం ఏపీ రాజధాని అమరావతిలో టీటీడీ నిర్వహించింది.
- రాయలసీమ ఎత్తిపోతల పథకానికి కేంద్ర అటవీశాఖ నిపుణుల మదింపు కమిటీ (ఎక్స్‌పర్ట్ అప్రైజల్ కమిటీ) అనుమతిని నిరాకరించింది.
- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మన బాహుబలి రాకెట్ 'జీఎస్ఎల్వీ మార్క్3'లో క్రయో ఇంజన్ దశను 25 టన్నులకు బదులు 20 టన్నులకు కుదించి నిర్మించడానికి సంబంధించిన సీఈ20 క్రయో ఇంజన్ పరీక్షను మహేంద్రగిరిలోని ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ (ఐపీఆర్‌సీ)లో విజయవంతంగా నిర్వహించారు. స్వదేశీ క్రయోజనిక్ ఇంజన్ (సీఈ20) కోసం ఇప్పటి వరకు ఐపీఆర్‌సీలో హై-అల్టిట్యూట్ టెస్ట్‌ను (హెచ్ఏటీ) ఐదుసార్లు నిర్వహించారు.
- నారాయణపేట జిల్లా కృష్ణా మండలం ముడుమాల్ లోని నిలువురాళ్లకు యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా తాత్కాలిక జాబితాలో చోటు లభించింది.



## జాతీయం

**మార్చి 10 - మార్చి 16**

- క్యూఎస్-ర్యాంకింగ్స్‌లో బిజినెస్, మేనేజ్‌మెంట్ విద్యలో ఐఐఎం అహ్మదాబాద్ 27వ ర్యాంక్ (గత ఏడాది 22), ఐఐఎం బెంగళూరు 40వ ర్యాంక్ (గత ఏడాది 32) సాధించాయి. ఇంజినీరింగ్-మినరల్, మైనింగ్ విభాగంలో ధన్‌బాద్‌లోని ఐఎస్ఎంకు 20వ ర్యాంకు, ఐఐటీ-బాంబేకు 28, ఐఐటీ ఖరగ్‌పూర్‌కు 45వ ర్యాంకు దక్కింది.
- తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ 2025-26 రాష్ట్ర వార్షిక బడ్జెట్ కోసం తయారుచేసిన లోగోలో అధికారిక రూపాయి చిహ్నాన్ని తొలగించి ఆ స్థానంలో తమిళ పదం రూబాయిని చేర్చి జాతీయ విద్యా విధానాన్ని (ఎన్ఈపీ) వ్యతిరేకిస్తున్నట్లు కేంద్రానికి మరోసారి స్పష్టం చేశారు. జాతీయ కరెన్సీ చిహ్నాన్ని ఒక రాష్ట్రం తిరస్కరించడం చరిత్రలో ఇదే మొదటిసారి.



- స్పేడెక్స్ శాటిలైట్ల డీ-డాకింగ్(విడదీత) విజయవంతంగా జరిగిందని ఇస్రో ప్రకటించింది. దాంతో చంద్రయాన్-4 మార్గం సుగమం అయ్యింది. అంతరిక్షంలో ఉపగ్రహాలను కలిపే ప్రక్రియను డాకింగ్‌గా పిలుస్తారు. వాటిని మళ్లీ వేరే చేసే ప్రక్రియనే అన్‌డాకింగ్ అంటారు. డాకింగ్ టెక్నాలజీ కలిగి ఉన్న నాలుగో దేశంగా భారత్ నిలిచింది. అమెరికా, రష్యా, చైనా తర్వాత ఈ ఘనత సాధించిన దేశం భారత్.




- క్రిప్టో కరెన్సీ అడ్మినిస్ట్రేటర్ బెసికోవ్‌ను కేరళ పోలీసులు అరెస్టు చేశారు.
- ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా ఆయుధాలు దిగుమతి చేసుకునే దేశాల్లో భారత్ రెండవ స్థానంలో ఉంది. ఉక్రెయిన్ మొదటి స్థానంలో నిలిచింది.
- ప్రపంచ వాయు నాణ్యత నివేదిక-2024 ప్రకారం అత్యంత కాలుష్య భరిత 20 నగరాల్లో 13 మన దేశంలోనే ఉన్నాయి. కాలుష్య రాజధానుల్లో వరుసగా ఆరో ఏడాది కూడా ఢిల్లీ మొదటి స్థానంలో నిలిచింది.
- కాలుష్యంలో టాప్-5 దేశాలుగా చాద్‌జి, బంగ్లాదేశ్, పాకిస్థాన్, డీఆర్ కాంగో, ఇండియా ఉన్నాయి. కాలుష్య భరితరాజధానుల్లో టాప్-5 స్తానాలలో ఢిల్లీ-ఇండియా, ఎంజామెనా-చాద్, ఢాకా-బంగ్లాదేశ్,కిన్సాసా-కాంగో,ఇస్లామాబాద్-పాక్ నిలిచాయి.
- రెండు హెర్కులెస్ స్తంభాలను 2 నిమిషాల 10.75 సెకండ్ల పాటు నిలబెట్టి భారతీయ అథ్లెట్ విస్పీ ఖరాడీ ప్రపంచ రికార్డును సాధించాడు.
- కలకత్తా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి సుప్రీంకోర్టు జడ్జిగా నియమితులయ్యారు.
- ఐపీఎల్ వ్యవస్థాపకుడు లలిత్ మోదీకి జారీ చేసిన పాస్‌పోర్ట్‌ను రద్దు చేయాలని వనౌటు ప్రధాని జోథమ్ నపట్ పౌరసత్వ కమిషన్‌ను ఆదేశించారు.
- ఒడిశాలోని నబరంగ్‌పూర్ మాజీ ఎంపీ, బీజేడీ నేత ప్రదీప్ మాఝీపై గిరిజన సంఘం కుల బహిష్కరణ వేటు వేసింది. ఆయన గిరిజనేతర మహిళను వివాహం చేసుకోవటమే దీనికి కారణం.
- డబ్ల్యూపీఎల్ లో ముంబై ఇండియన్స్ టైటిల్ విజేతగా నిలిచింది. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా హర్మన్‌ప్రీత్ నిలిచింది. డబ్ల్యూపీఎల్ చరిత్రలో 1000 పరుగులు పూర్తి చేసిన తొలి బ్యాటర్‌గా సివర్ బ్రంట్ రికార్డు నెలకొల్పింది. నాట్ సీవర్ ప్లేయర్ ఆఫ్ ద టోర్నీగా నిలిచింది.




# విద్య, ఉద్యోగ సమాచారం




**ఏపీ ఈఏపీసెట్ రిజిస్ట్రేషన్ ప్రారంభం..**

ఈ ఏడాది జేఎన్‌టీయూకే నిర్వహించే ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ ఉమ్మడి ప్రవేశ పరీక్ష (ఏపీ ఈఏపీసెట్) 2025కు మార్చి 15 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారు. ఏప్రిల్ 24వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. రూ.10 వేల అపరాధ రుసుంతో మే 16 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.

మే 19 నుంచి 27 వరకు ఆన్‌లైన్ విధానంలో ఈ పరీక్షలు నిర్వహించనున్నారు. వ్యవసాయ, ఫార్మసీ కోర్సుల ఉమ్మడి ప్రవేశ పరీక్ష మే 19, 20 తేదీల్లో రోజుకు రెండు విడతలుగా నిర్వహిస్తారు. ఇంజినీరింగ్ పరీక్ష మే 21 నుంచి 27 వరకు రోజుకు రెండు విడతలుగా నిర్వహిస్తారు. వ్యవసాయ, ఫార్మసీ పరీక్ష ప్రాథమిక 'కీ'ని మే 21వ తేదీన, ఇంజినీరింగ్ ప్రాథమిక 'కీ'ని మే 28న విడుదల చేస్తారు. తుది 'కీ'ని జూన్ 5న ప్రకటిస్తారు.

ఈ పరీక్షకు ఏపీలో 46, హైదరాబాద్‌లో 2 కేంద్రాల్లో కలిపి మొత్తం 48 చోట్ల పరీక్షలు నిర్వహిస్తారు. మే 12 నుంచి హాల్‌టికెట్లను ఈఏపీసెట్ వెబ్‌సైట్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వ వాట్సాప్ నంబర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఉర్దూ మాధ్యమాన్ని ఎంచుకునేవారు కర్నూలులోని ప్రాంతీయ కేంద్రంలో పరీక్షలు రాయాలి. విద్యార్థులు https://cets.apsche.ap.gov.in/ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులు సమర్పించవచ్చు.

**ఏపీ ఈసెట్ 2025 :**

బీటెక్ లేటరల్ ఎంట్రీకు (రెండో ఏడాదిలో ప్రవేశానికి) నిర్వహించే ఏపీ ఈసెట్ 2025కు దరఖాస్తుల స్వీకరణ మార్చి 12వ తేదీ నుంచి ప్రారంభమైంది. ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఏప్రిల్ 7వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించవచ్చు. అపరాధ రుసుముతో ఏప్రిల్ 28వ తేదీ వరకు అవకాశం ఉంది. దరఖాస్తులో తప్పుల సవరణకు ఏప్రిల్ 24 నుంచి 26 వరకు సమయం ఇచ్చారు. అనంతరం మే 1 నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మే 6న ప్రవేశ పరీక్ష ఉంటుంది.




**ఏపీ ఐసెట్ 2025 :**

ఉన్నత విద్యా సంస్థల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఏపీ ఐసెట్ 2025 మార్చి 13వ తేదీ నుంచి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది. ఎలాంటి అపరాధ రుసుము లేకుండా దరఖాస్తులకు ఏప్రిల్ 9వ తేదీ చివరి గడువు. అపరాధ రుసుముతో ఏప్రిల్ 28వ తేదీ వరకు అవకాశం ఉంది. మే 2 నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మే 7వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు.

**టీజీపీఎస్సీ గ్రూప్ 3 ఫలితాలు**

తెలంగాణ గ్రూప్-3 ఫలితాలు విడుదలయ్యాయి. అభ్యర్థుల జనరల్ ర్యాంకింగ్ లిస్టు (జీఆర్ఎల్)ను టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో ఉంచింది. రాతపరీక్షకు హాజరైన అభ్యర్థులు తమ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ https://www.tspsc.gov.in/ ద్వారా చెక్ చేసుకోవచ్చు. తెలంగాణ రాష్ట్రంలో 1,365 గ్రూప్-3 సర్వీసుల పోస్టుల భర్తీకి నిర్వహించిన ఈ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా 5.36 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. 2024 నవంబరు 17, 18 తేదీల్లో నిర్వహించిన రాత పరీక్షలకు 2,69,483 మంది అభ్యర్థులు హాజరయ్యారు. నిర్వహించారు.

**టీజీపీఎస్సీ గ్రూప్-2 ఫలితాలు**

గ్రూప్-2 ఫలితాలను టీజీపీఎస్సీ విడుదల చేసింది. 447.088 మార్కులతో నారు వెంకట హరవర్ధన్ టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈసారి ఫలితాల్లో మొదటి 31 రాంకులు పురుషులకు రాగా, 32వ ర్యాంకును మహిళా అభ్యర్థి దక్కించుకున్నారు. మొదటి 500 ర్యాంకుల్లో మహిళలు 48 మందే ఉన్నారు. వివరాలకు టీజీపీఎస్సీ వెబ్‌సైట్ చూడొచ్చు.

**APEDB లో పోస్టుల భర్తీ**

ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ (APEDB) ఒప్పంద ప్రాతిపదికన ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ఈ ప్రకటన ద్వారా మొత్తం 22 ఖాళీలను భర్తీ చేయనున్నారు. దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు మార్చి 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

**ఖాళీల వివరాలు...**

అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్: 05, జనరల్ మేనేజర్: 10, మేనేజర్: 07 ఖాళీలను భర్తీ చేయనున్నారు.

**అర్హత:** పోస్టులను అనుసరించి సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ, మాస్టర్స్ డిగ్రీలో ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.

**వేతనం:** నెలకు అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ పోస్టులకు రూ.2,50,000 - రూ.5,00,000, జనరల్ మేనేజర్ పోస్టులకు రూ. 2,00,000 - రూ.2,50,000, మేనేజర్ పోస్టులకు రూ.1,50,000 - రూ.2,00,000 ఉంటుంది.

**దరఖాస్తు ప్రక్రియ:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు.

**దరఖాస్తులకు చివరి తేదీ:** మార్చి 20, 2025

**ఎంపిక విధానం:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

అభ్యర్థులు పూర్తి వివరాలకు అప్లయ్ చేసుకోవడానికి అధికారిక వెబ్‌సైట్ https://apedb.ap.gov.in/career.htmlచూడొచ్చు.